ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

మంగళవారం | 20-1-2026 | పేజీలు : 16

తల్లిపై హత్యాయత్నానికి పాల్పడిన

# వ్యక్తి అరెస్ట్

- పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించిన కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19(విజన్ ఆంధ్ర) కన్నతల్లి పై హత్యాయత్నం కు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి సోమవారం తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.డబ్బులు, బంగారం ఇవ్వడం లేదని మద్యం మత్తులో తల్లిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కామారెడ్డి పట్టణంలోని వివేకానంద కాలనీకి చెందిన కంచర్ల గౌరవ్వ వద్ద ఉన్న డబ్బు, మెడలో ఉన్న 3 తులాల బంగారు గొలుసు తీసుకోవడానికి కొడుకు రాజేష్ ప్రయత్నించగా గౌరవ్వ నిరాకరించింది. దాంతో మద్యం మత్తులో ఉన్న రాజేష్ తన చేతికి ఉన్న కడియంతో గౌరవ్వపై దాడి చేయగా తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయింది.పోలీసులకు సమాచారం రావడంతో గౌరవ్వ పరిస్థితి గమనించిన పోలీసులు పెట్రోకార్?లో జీజీహెచ్?కు తరలించారు. అనంతరం తల్లి వద్ద నుంచి తీసుకున్న బంగారు గొలుసును జేపీఎన్ రోడ్డులో అమ్మడానికి ప్రయత్నించిన రాజేష్?ను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి బంగారు గొలుసు, కడియం, మొబైల్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గౌరవ్వకు ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రుల బాధ్యత కొడుకులపై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేస్తే కఠిన చట్టాలు ఉన్నాయని ఏఎస్పీ గుర్తు చేశారు.

# సమాచార బోర్డును పట్టించుకోని అధికారులు..?

## ఆ అధికారి రిటైర్మెంట్ అయినా..!! సమాచార బోర్డులో పేరు, నెంబర్..?




మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) : సమాచార బోర్డును పట్టించుకోని అధికారులు.. ఆ అధికారి రిటైర్మెంట్ అయినా..!! సమాచార బోర్డులో పేరు, నెంబర్.. ఉండడంతో సంబంధిత అధికారుల తీరు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్నా ఘటన జగిత్యాల జిల్లా మెట్ పల్లి ఎక్సైజ్ కార్యాలయంలో పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే... మెట్ పల్లి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయంలో వుండే బోర్డు "సమాచార హక్కు చట్టం-2005" పౌర సమాచార అధికారుల వివరాల యొక్క ప్లెక్సీలో (సమాచార అధికారి) పేరు సి.హెచ్. లక్ష్మణ్ కుమార్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గత ఆరు నెలల క్రితం పదవీ విరమణ పొందారు. కాగా ఇప్పటివరకు ఆ అధికారి పేరు, నెంబర్ సమాచార హక్కు ప్లెక్సీలో అలాగే ఉండడంతో అధికారుల తీరుపై ప్రజల్లో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్కడ ఉన్న సమాచార హక్కు ప్లెక్సీలో ఆరు నెలలు గడిచిపోయినా ఆ అధికారి పేరు, నెంబర్ అలాగే ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఆ సమాచార హక్కు చట్టం ప్లెక్సీ లో ప్రస్తుత అధికారి వివరాలను నమోదు చేసేలా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రవాణా శాఖ మంత్రిని సన్మానించిన సర్పంచ్



రేగొండ జనవరి 19 (విజన్ ఆంధ్ర ) రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్ర సర్పంచ్ వారణాసి మౌనిక అంజి శాలువాతో సన్మానించారు. సోమవారం మండల కేంద్రంలో నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను సర్పంచ్ మౌనిక అంజి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాల్వతో సన్మానించారు. మండల కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నువ్వు ఏ పార్టీలో ఉన్నావో నీకే తెలియదు..

- బీ ఫామ్ ఇవ్వడానికి ఎమ్మెల్యే ఎవరు..
- ప్రజా పాలన.. సంక్షేమ పథకాలకు. మద్దతు ఇస్తే స్వాగతిస్తాం..
- పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు..
- పదేళ్లు కష్టపడ్డ..పార్టీ జెండా మోసిన వారికి టిక్కెట్లు..
- యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యే యే కారణం..
- నైతిక విలువలు.రాజ్యాంగ నిబంధనలు గురించి ఎమ్మెల్యే మాట్లాడటం విడ్డూరం..
- జగిత్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ కంచుకోటం..50 స్థానాల్లో గెలుస్తాం..

14 లో...



క్యాతనపల్లి మున్సిపాలిటీలో

# ఎలక్షన్ వేడి



-మంత్రి ఎదుట కాంగ్రెస్ కార్యకర్తల గలాటలు

15 లో...

# ప్రజా సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



ఆసిఫాబాద్,జనవరి19 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

4 లో...

## సబ్ ఇన్స్పెక్టర్‌ను సన్మానించిన అఖిల భారత రెడ్డి సంఘం నాయకులు



బద్వేలు, జనవరి 19 (విజన్ ఆంధ్ర) బదిలీల్లో భాగంగా బద్వేలు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్గా పదవి బాధ్యతలు చేపట్టిన టి సంజీవరెడ్డిని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ల. వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామారెడ్డి, ఉపాధ్యక్షులు బిజీ వేముల మోహన్ రెడ్డి సోమవారం ఉదయం గోపవరం పోలీస్ స్టేషన్‌లోని తన కార్యాలయంలో శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎస్సై సంజీవరెడ్డి మాట్లాడుతూ నా పరిధిలోని మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజల న్యాయమైన సమస్యల పట్ల స్పందించి వారికి న్యాయం చేస్తానని తెలిపారు అనంతరం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఎస్సై సంజీవరెడ్డి మంచి ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు

## కళాకారుడు గుండె పోటుతో మృతి

### జానపద కళాకారులు 18,500 ఆర్థిక సహాయం అందజేత



నిజామాబాద్ జనవరి19:( విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఉద్యమంలో ధూందాం కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను చైతన్య పరిచిన కీ బోర్డు కళాకారుడు మాడ బోయిన ఆంజనేయులు గుండె పోటుతో ఆదివారం మృతి చెందాడు. కాగ ఆయన స్వస్థలం డొంకేశ్వర్ మండలం జిజి నడ్కూడ లో అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు. అంత్యక్రియల్లో పాల్గొని కళాకారులు పాటలతో నివాళులు అర్పించారు. నిజామాబాద్ జిల్లా జానపద కళాకారులు 18,500 తక్షణ ఆర్థిక సహాయం అందేశారు. ఈ కార్యక్రమంలో సిర్ప లింగం, అష్ట గంగాధర్, రాంపూర్ సాయి, సాయి లవోల, కర్క రమేష్, మహేందర్, చిట్టి బాబు, దప్పు రాజు, క్రాంతి, మీనా, నిహారిక కళాకారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 73 ఫిర్యాదులు

నిజామాబాద్, జనవరి 19 : (విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# రహదారి భద్రత పై వ్యాస రచన పోటీలు నిర్వహణ

**వేములవాడ రూరల్ పోలీస్ ల ఆధ్వర్యంలో నిర్వహణ విజేతల కు బహుమతులు ప్రధానం- వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం.**

**"అరైవ్ అలైవ్" అనే థీమ్?తో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.**



వేములవాడ రూరల్, జనవరి 19 (విజన్ ఆంధ్ర). షెడ్యూల్ లో భాగంగా రోడ్డు భద్రత కు సంబంధించిన విషయాల పై నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు వ్యాస రచన మరియు డ్రాయింగ్ పరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుంది అని అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేదా సీట్?బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరం. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో నూకలమర్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మహాసభతో కమ్యూనిస్టుల శక్తి ప్రపంచానికి చాటింది

### లక్షలాది కార్యకర్తల హాజరుతో కమ్యూనిస్టు ఉద్యమానికి నూతన ఉత్సాహం

### -- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్







కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర): భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఖమ్మం నగరంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ కమ్యూనిస్టు ఉద్యమ బలాన్ని ప్రపంచానికి చాటిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. లక్షలాది మంది సిపిఐ కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా సభకు తరలిరావడం ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీకి ఉన్న అపారమైన విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

ఖమ్మం మహాసభను చూసి కమ్యూనిస్టులను తక్కువ చేసి మాట్లాడే రాజకీయ నాయకులకు ఇది గట్టి హెచ్చరిక వంటిదని ఉమా మహేష్ వ్యాఖ్యానించారు. ఇతర బూర్జువా రాజకీయ పార్టీలు తమ సభలకు ప్రజలను రప్పించేందుకు మందు, డాబు, బిర్యానీ పొట్లాలు వంటి ప్రలోభాలకు ఆశ్రయిస్తుంటే, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు మాత్రం ఎలాంటి ఆశలు, లాభాల కోసం కాకుండా పేదలు, కార్మికులు, రైతులు, మహిళల హక్కుల కోసం నిజాయితీగా పోరాడే పార్టీగా సిపిఐని విశ్వసించి స్వచ్ఛందంగా పాల్గొంటారని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీకి ఉన్న స్వచ్ఛత, క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత అంశాలు బూర్జువా రాజకీయ పార్టీల నాయకులకు కూడా బాగా తెలుసని ఆయన అన్నారు. ఖమ్మం బహిరంగ సభ ద్వారా సిపిఐ కార్యకర్తల్లో నూతన ఉత్తేజం, ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపారు.

రానున్న రోజుల్లో ఈ మహాసభను స్ఫూర్తిగా తీసుకొని పార్టీని గ్రామగ్రామానికీ తీసుకెళ్లి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఉమా మహేష్ పిలుపునిచ్చారు. శోషణలేని సమసమాజ నిర్మాణమే కమ్యూనిస్టు పార్టీ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రజలంతా ఏకమై ముందుకు సాగాలని ఆయన కోరారు.

# వ్యవసాయంలోనూ మహిళలు రాణించాలి

### డాక్టర్ ప్రశాంతి, కృషి విజ్ఞాన కేంద్రం



సంగెం జనవరి 19 విజన్ ఆంధ్ర : సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లా కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజషన్ నాయకులు లింగాదారిత, హింస నివారణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మహిళ రైతులు వ్యవసాయానికి వెన్నెముక అని అన్ని రంగాలతో పాటు వ్యవసాయం లో కూడా పురుషులతో సమానంగా పనిచేస్తున్నారని అన్నారు. మహిళలు రోజువారి వ్యవసాయ కార్యకలాపాలతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ మార్కెటింగ్ వరకు అన్ని దశలో చురుకుగా పాల్గొంటున్నారు వారివల్లే సాగు ప్రగతి పథంలో కొనసాగుతుంది అని తెలిపారు. మహిళలు చేసే పనుల్లో ముఖ్యంగా విత్తనాలు వేయడం, నాటు వేయడం, కలుపు నివారణ, పత్తి వెరడం మొదలగు పనులకు సాంకేతిక యంత్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు, మహిళలు సాంకేతిక నాపుణ్యం పెంచుకొని పనిబారాన్ని తాగించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ని మహిళలు పౌష్టిక ఆహార లోపంతో అనారోగ్యం పడకుండ అందుబాటులో వున్నా మునుగా, ఆకుకూరలు, బెల్లం తో తయారు చేసే నువ్వులు మరియు పల్లీల పదార్థాలను తినడం ద్వారా ఆరోగ్యం మెరుగు పంచుకోవాలని అన్నారు. కవిరాజ్, సర్వోదయ ప్రాజెక్ట్ మ్యానేజర్ మహిళల రైతులు సంగటితంగా గ్రామాలలో వున్నా మహిళ సమస్యలపై పని చేయాలనీ అన్నారు, సర్వదయ సంస్థ సమస్యల్లో వున్నా మహిళలకు అండగా ఉచితంగా కౌన్సిలింగ్,న్యాయ, తాత్కాలిక ఆశ్రయం, జీవనోపాధి మరియు వృత్తి నైపుణ్య శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు, గ్రామం లో మహిళ సమస్యలు పరిష్కారం కోసం గ్రామం లో వున్నా వివిధ సంఘాల నాయకులు కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ కోఆర్డినేటర్ వాణి మహిళా సహాయత సభ్యులు. జ్యోతి మంగమ్మ వాణి స్వరూప రైతు సంఘాల సభ్యులు కృష్ణ. వీరన్న. రాములు ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక ప్రజలకు -- ప్రభుత్వానికి వారధి లాంటిది విజన్ ఆంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సపల్ కమిషనర్ సి ఎచ్. సైదులు



గద్వాల జనవరి 19 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సపల్ కమిషనర్ సైదులు విజన్ ఆంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని. ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా నిలుస్తుంది.

గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుంది. నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను నిర్వహిస్తుంది. ఇదే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరించుతూ, ప్రజలు--ప్రభుత్వం మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తుంది. నిజాయితీగల వార్తలతో, నిర్మాణాత్మక విమర్శలతో ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచుతుంది. అదే సమయంలో ప్రజలను చైతన్యవంతులుగా మార్చి, తమ హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన కల్పిస్తుంది.

అందువల్ల పత్రిక కేవలం వార్తలు అందించే సాధనం మాత్రమే కాకుండా, ప్రజల స్వరం ప్రభుత్వానికి చేరవేసే వారధిగా, ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు చేరవేసే దూతగా పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర స్టాఫ్ రిపోర్టర్ టి.వీరన్న, జర్నలిస్టులు బి.కె. సురేష్, భాస్కర్, మహేంద్ర,మేడికోండ రవి,మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ




నడిగూడెం, జనవరి 19 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలో గల కస్తూరిబా బాలికల పాఠశాలలో రోడ్డుభద్రత అంశం పై విద్యార్థులకు వ్యాస రచన,డ్రాయింగ్ పోటీలను నడిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం రోజు నిర్వహించారు. పాఠశాలల విద్యార్థులకుట్రాఫిక్ అంశం పైఅవగాహన కల్పించేందుకు ఈపోటీలను నిర్వహించడం జరిగిందని స్థానిక ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలోకస్తూరిబా ప్రిన్సిపాల్,టీచర్స్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు విస్తృత అవగాహన



## అరిస్--అవేక్ కార్యక్రమంలో భాగంగా పేట్ బషీరాబాద్‌లో రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ

పేట్ బషీరాబాద్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరిస్--అవేక్ కార్యక్రమంలో భాగంగా తేది 19-01-2026న పేట్ బషీరాబాద్ పరిధిలోని రెజొనెన్స్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి రోడ్డు పై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశం, ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రాధాన్యత వంటి విషయాలను స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రత విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసు అధికారులు సూచించారు.

రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ప్రశ్

# విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గానికి సన్మానం చేసిన డాక్టర్ భోగ శ్రావణి



జగిత్యాల జనవరి 19 (విజన్ ఆంధ్ర) పట్టణ పోచమ్మవాడ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఈరోజు అధ్యక్షులు కోరుకంటి రాము, ప్రధాన కార్యదర్శి తునికి సదాచారి మరియు కార్యవర్గ సభ్యులు ఈ రోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఐతీ. బోగ శ్రావణి మర్యాదపూర్వకంగా కలువగా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుకంటి రాము,వేణు గోపాల్, సుదర్శన్, రమణాచారి, నారాయణ, సత్తయ్య,కోరుకంటి శ్రీనివాస్, కోరుకంటి రవి,నగసముద్రం రాజశేఖర్,బాలేపు బాలాజీ,వేములవాడ సుదర్శన్,కొత్తపల్లి విశ్వంభర్ పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ డంపింగ్ యార్డ్, వైకుంఠధామాన్ని కాపాడాలి -- ఆకుల సతీష్ డిమాండ్

## ప్రభుత్వ భూమిని ప్రైవేటు చేతుల్లోకి అప్పగించిన గత పాలకుల తప్పును సరిదిద్దాలి

## ఏడి/ఆర్జెడి సర్వే చేసి ఐదు ఎకరాల స్థలాన్ని ప్రజా వినియోగంలోకి తేవాలి

కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ డంపింగ్ యార్డ్, వైకుంఠధామంగా ఉపయోగంలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడి తిరిగి ప్రజా వినియోగంలోకి తేవాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మేడ్చల్ కలెక్టరేట్?లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియకు ఆయన ఫిర్యాదు చేశారు.

కుత్బుల్లాపూర్ మండలం, నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని సర్వే నెంబర్లు 304, 305లకు చెందిన సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని గత 20 ఏళ్లుగా ప్రగతి నగర్ గ్రామపంచాయతీ కోట్లాది రూపాయలు వెచ్చించి డంపింగ్ యార్డ్, వైకుంఠధామంగా అభివృద్ధి చేసిందని ఆకుల సతీష్ వివరించారు. 2020లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటైన అనంతరం కూడా సుమారు కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసి ఈ స్థలాన్ని మరింత అభివృద్ధి చేసినట్టు తెలిపారు. అయితే, గత టీఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో 2023లో, ఈ ప్రభుత్వ భూమిని శంసీగూడ సర్వే నెంబర్ 57కు చెందిన దేశ్?పాండే భూమిగా చూపిస్తూ, సుప్రీంకోర్టులో కేసు గెలిచామని పేర్కొని రిజిస్ట్రేషన్, పాస్బుక్ మ్యూటేషన్ చేయడం తీవ్ర అన్యాయమని ఆరోపించారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఉండటంతో పాటు, ఎక్సెల్ ప్రాపర్టీ సంస్థకు లబ్ధి చేకూర్చారని విమర్శించారు. దీంతో ప్రగతి నగర్?కు చెందిన డంపింగ్ యార్డ్?ను అక్రమంగా స్వాధీనం చేసుకోవడమే కాకుండా, అక్కడ ఉన్న సామగ్రిని కూడా ఎత్తుకెళ్లారని, అయినా సంబంధిత పోలీస్ కేసులు నమోదు చేయకపోవడం గమనార్హమని తెలిపారు. గతంలో ఈ అంశంపై పోరాటం చేసినప్పటికీ, ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైడ్రా, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన సర్వే జరగకపోవడంతో, 42 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే నెంబర్లలో గందరగోళం కొనసాగుతోందని పేర్కొన్నారు. వెంటనే ఏడి లేదా ఆర్జెడి స్థాయి



అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి, సర్వే నెంబర్లు 304, 305కు చెందిన ప్రగతి నగర్ ఐదు ఎకరాల డంపింగ్ యార్డ్, వైకుంఠధామాన్ని గుర్తించి, తిరిగి నిజాంపేట్ సర్కిల్?కు అప్పగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ తప్పులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దాలని ఆకుల సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పాండు, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ప్రధాన కుడళ్లలో మూఢనమ్మకాల కలకలం

## పాఠశాలలు కాలేజీల ప్రధానరహదారి కూడళ్లే టార్గెట్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మూఢనమ్మాకాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఈ సందర్భంగా హుస్నాబాద్
పట్టణంలో ఆదివారం వస్తే చాలు పట్టణానికి నాలుగు దిక్కుల ఎక్కడ చూసినా నిమ్మకాయలు కోడిగుడ్లు నిమ్మకాయలు ఇతర వస్తువులచే ప్రధాన రోడ్లలో పెడుతున్నారు. పట్టణ ప్రజలు ఆదివారం వస్తే చాలు ఏం జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని నాలుగు దిక్కుల ఉదయం పూట ప్రధాన కూడళ్ళలో నిమ్మకాయలు కోడిగుడ్లు కొబ్బరికాయలు దర్శనమిస్తున్నాయి. దీనితో రోడ్డుపై వెళ్లే బాటసారులు వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. అంతే కాకుండా కరీంనగర్ రహదారిలో ఒక ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ మాడల్ స్కూల్, డిగ్రీ కాలేజీ ఉన్నాయి. విద్యార్థులు వెళ్లే కూడళ్ళలో మధ్యలో ముందు ఈ వస్తువులు దర్శనం ఇవ్వడంతో తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకి పంపించాలంటేనే భయపడుతున్నారు. మరి ప్రజలను ఇంత భయభ్రాంతులకు గురి చేయడం మూఢనమ్మకాలను విశ్వసించడమే అని కారణం అని తెలుస్తుంది. ప్రపంచం టెక్నాలజీ రంగంలో ముందు ముందుకు వెళ్లి మానవుడు అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి వచ్చే ఆధునిక యుగంలో మనిషి ఖండాంతరాలు దాటి వెళుతున్నాడు కానీ పట్టణంలో ఇంకా మూఢనమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరసిల్లుతున్నాయని ప్రజల్లో తీవ్ర చర్చ నడుస్తుంది. పట్టణ ప్రజల్లో ఆదివారం వస్తే చాలు ఏ రోడ్డు మీదకి వెళ్తే ఏ వస్తువులపై కాలు వేస్తే ఏం జరుగుతుందోనని భయంగా బ్రతుకుతున్నారు. కాబట్టి అధికారులు పట్టణ చుట్టుపక్కల నలువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు.

# అరైవ్ అలైవ్-2026' రోడ్డు భద్రతా ప్రచారంలో విద్యార్థుల ఉత్సాహం



## దుండిగల్, గాగిలాపూర్, బహదూర్‌పల్లి, బౌరంపేట్ జెడ్పీ హైస్కూళ్లలో రోడ్డు భద్రత క్విజ్ పోటీలు

## - విజేతలకు బహుమతుల ప్రదానం

కుత్బుల్లాపూర్, జనవరి 19: (విజన్ ఆంధ్ర) రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అలైవ్ క్యాంపెయిన్--2026' లో భాగంగా దుండిగల్, గాజులాపూర్, బహదూర్?పల్లి, బౌరంపేట్ ప్రాంతాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ సంకేతాలు, ప్రమాదాల నివారణ అంశాలపై తమ అవగాహనను ప్రదర్శించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

దుండిగల్ జెడ్పీ హై స్కూల్ విజేతలు:
మొదటి బహుమతి -- ఎం. కావ్యశ్రీ (9వ తరగతి), రెండో బహుమతి -- జి. సూర్య తేజ (9వ తరగతి), బౌరంపేట్ జెడ్పీ హై స్కూల్ విజేతలు: మొదటి బహుమతి -- వి. పల్లవి (9వ తరగతి),
రెండో బహుమతి -- బి. అర్చన (9వ తరగతి), బహదూర్?పల్లి జెడ్పీ హై స్కూల్ విజేతలు: మొదటి బహుమతి -- ఎం. తనుష్ (9వ తరగతి), రెండో బహుమతి -- వి. చంద్రవదన (9వ తరగతి), గాగిలాపూర్ జెడ్పీ హై స్కూల్ విజేతలు: మొదటి బహుమతి -- జి. స్వప్నిల్ (10వ తరగతి),
రెండో బహుమతి -- ఎ. నాని (10వ తరగతి), ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు

# ప్రజా సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత

## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆసిఫాబాద్,జనవరి19 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పి. నితికా పంత్, ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూర్ టీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎ.ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుద్దాల దేవయ్య లతో కలిసి హాజరై శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను చేపడుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి, 500 రూపాయలకే రాయితీ సిలిండర్, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా జిల్లాలో విద్య, వైద్య అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేసిన జిల్లా మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామన్నారు. సిర్పూర్ టీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాగజ్ నగర్ పట్టణానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసి 18 కోట్ల రూపాయలతో పట్టణంలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 35 కోట్ల రూపాయలతో పట్టణానికి త్రాగునీరు కొరకు నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. కాగజ్ నగర్ లో, కౌటాల మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అంతకు ముందు కాగజ్ నగర్ కు విచ్చేసిన మంత్రికి ఎస్ పి ఎం అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి గౌరవ వందనం అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీకి ఆస్తి పన్నును చెల్లించి అచ్చంపేట పట్టణ అభివృద్ధికి సహకరించాలి

## అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు



అచ్చంపేట జనవరి 19( విజన్ ఆంధ్ర) : అచ్చంపేట పట్టణ ప్రజలు వ్యాపారస్తులు తమ ఆస్తి పన్ను ఆస్తి పన్ను బకాయిలను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న వారు ఎలాంటి బకాయిలు లేకుండా ఏదైనా సుబ్బరంగా ఉంటే చేసుకొని మున్సిపాలిటీకి ఏ విధంగా నష్టం జరగకుండా పన్నులు చెల్లించాలని ఆయన అన్నారు మునిసిపల్ కాంప్లెక్స్ లో షాపులు అధ్యక్ష తీసుకున్న వాళ్లు కూడా ఇలాంటి బకాయిలు లేకుండా మున్సిపల్ కు చెల్లించాలని పట్టణంలో ట్రేడ్ లైసెన్సులు కచ్చితంగా చేసుకోవాలని వ్యాపారస్తులకు తెలియజేశారు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నవారు తమ ఆస్తి పనులను కచ్చితంగా చెల్లించాలని చైర్మన్ తెలిపారు ప్రతి ఒక్కరూ ఆస్తి పన్నులను చెల్లించి ఎనచవతీతీచసి తీసుకోవాలని ఆయన సూచించారు గృహ యజమానులు వ్యాపారస్తులు దుకాణ సముదాయం వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు ఆస్తి పన్నులను చెల్లించి అచ్చంపేట మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు

# నేడు జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం

నిజామాబాద్, జనవరి 19 : ( విజన్ ఆంధ్ర) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 20న (మంగళవారం) ఉదయం 10.30 గంటలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని డీఆర్డీఓ సాయాగౌడ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై దిశ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. సంబం ధిత శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# టిప్పర్లతో ఇసుక రవాణా నిలిపివేయాలని తహసిల్దార్ కు ఫిర్యాదు

కందనూలు,జనవరి 19(విజన్ ఆంధ్ర)టిప్పర్లతో ఇసుక రవాణా వెంటనే నిలిపివేయాలని ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి సర్పంచి రమేష్ రెడ్డి,ఉపసర్పంచి పి,శంకర్ వార్డు సభ్యులు సోమవారం ఉప్పునుంతల తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు, టిప్పర్లతో ఇసుక రవాణా కారణంగా దాసర్లపల్లి రోడ్డు గుంతలు ఏర్పడి ధ్వంసం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు,గతంలో దాసర్లపల్లి వద్ద గల దుందుభి వాగు నుంచి అచ్చంపేట పరిధిలో ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం మాత్రమే ఇసుక తరలించే వారని గుర్తు చేశారు,కాగా ప్రస్తుతం అనుమతి పేరుతో దాసర్లపల్లి దుందుభి వాగు నుంచి నాగర్ కర్నూల్ వరకు టిప్పర్ల ద్వారా ఇసుక తరలించడం సమంజసం కాదని సర్పంచి తదితరులు ఆరోపించారు, గ్రామంలో పలువురికి ట్రాక్టర్లు ఉన్నాయని,తమ ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలించేందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని తాసిల్దారును కోరారు. ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు ఇసుక తరలింపు వెంటనే నిలిపివేయాలని దాసర్లపల్లి సర్పంచి, ఉపసర్పంచి,గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



**- ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

షాబాద్, జనవరి 19(విజన్ ఆంధ్ర) :చేవెళ్లలోని వ్యవసాయ కార్యాలయం ఆవరణలో షాబాద్ మండలానికి సంబంధించిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీ పై పరికరాలను పంపిణీ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతును రాజుగా చూడాలని కోరారు. రైతులందరూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు ప్రొసీడింగ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మండల్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోటీలు

ముత్తారం,జనవరి 19(విజన్ ఆంధ్ర ) ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించిన ముత్తారం క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ 2026 ఆదివారం ముగిశాయి. కుక్కల చందు,మల్యాల దేవేందర్, బాలసాని రాజకుమార్,సాతిని రాకేష్,అలువోజు రాకేష్, ముసుకుల దేవేందర్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 24 జట్లు పాల్గొన్నాయి. చివరి మ్యాచ్ గా ముత్తారం పారుపల్లి జట్లు తలబడ్డాయి. 99 పరుగులతో పారుపల్లి మొదటి బహుమతి గెలుచుకుంది. 98 పరుగులతో ముత్తారం రెండో బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని తెలిపారు. గెలుపొందిన విజేతలకు ముత్తారం ఎస్ ఐ రవికుమార్,సర్పంచ్ సుధటి రవీందర్రావు,మాజీ సర్పంచ్ నూనె కుమార్ బహుమతులను అందజేశారు.

# హెల్మెట్ అలవాటు కాదు- ప్రాణరక్షణ కవచం



**- అరైవ్ ఏలైవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య రోడ్డు భద్రతపై వ్యాఖ్యలు**

**- ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించిన డీసీపీ యోగేష్ గౌతమ్**

చేవెళ్ల,జనవరి 19 (విజన్ ఆంధ్ర) : హెల్మెట్ ధరించడం ఒక ఎంపిక కాదు, ప్రతి వాహనదారుడి బాధ్యత అని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. ఫ్యూచర్ సిటీ చేవెళ్ల పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల పట్టణంలో నిర్వహించిన "అరైవ్ ఏలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను రాబట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాలే యాదయ్యతో పాటు డీసీపీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ చాంబర్ జిల్లా అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా కొనుగోలు చేసిన 50 హెల్మెట్లను ఎమ్మెల్యే, డీసీపీ చేతుల మీదుగా ద్విచక్ర వాహనదారులకు అందజేశారు. అనంతరం వారు హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతూ ప్రజలకు రోడ్డు భద్రతపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... ప్రమాదాలు చెప్పి రావని, క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగుల్చుతుందని అన్నారు. టూ వీలర్ వాహనదారులు తమ కుటుంబ భద్రత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి ప్రాణం విలువైనదని, ప్రతి జీవితం ఒక కుటుంబానికి అవసరమని పేర్కొన్నారు. సురక్షిత చేవెళ్ల, సురక్షిత తెలంగాణ దిశగా అందరం కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డీసీపీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తెలుసుకొని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచిస్తూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషన్ గౌడ్, సీఐ భూపాల్ శ్రీధర్, డిటెక్టివ్ సీఐ ఉపేందర్, ఎస్సైలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో సిఎం కప్ కు విద్యార్థులు ఎంపిక



మంగపేట జనవరి 19 (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ : మండల క్లస్టర్ పరిధి నుంచి సిఎం కప్ 2025-26 రెండో ఎడిషన్ కొరకు సోమవారం మండల విద్యాధికారిణి పొదెం మేనక అధ్యక్షతన నిర్వహించిన కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలను మంగపేట ఉన్నత పాఠశాలలో పిడి నాగేంద్ర అధ్వర్యంలో ఆటలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులు కబడ్డీలో నాగేందర్ భరత్ రామ్ చరణ్ అక్షయ సాయి లహరి కోకోలో సాయి కిరణ్ రీత్విక మనోజ్ వాలీబాల్ లో చరణ్ యస్వంత్ తేజ విద్యార్థిని విద్యార్థులను మండలం నుంచి సిఎం కప్ కొరకు ఎంపిక చేశామని ఎంఈఓ పొదెం మేనక తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన మైనారిటీ నాయకులు



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), జనవరి 19: కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన బీఆర్?ఎస్ పార్టీకి చెందిన సుమారు 30 మంది మైనారిటీ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి నూతనంగా చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి హృదయపూర్వక స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సోఫి సమక్షంలో ఈ చేరికలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఏజాస్, సతీష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, నాయకులు జమ్ముల శ్రీకాంత్, నిజాం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అబ్దుల్ అలీం, సయ్యద్ తాయూబ్, అబ్దుల్ ఖయ్యుమ్, మాసుమ్, ఖాజా పాషా, గేసు, అబేద్, శ్రీనివాస్, నసీర్, అలీమ్, రషీద్, అన్వార్, జుబేర్, జాయిన్, శన్ను తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, మైనారిటీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ చేరికలతో కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని నాయకులు పేర్కొన్నారు.

# సమస్యల వలయంలో చేవెళ్ల ఎస్సీ బాలుర వసతి గృహం

చేవెళ్ల,జనవరి 19 (విజన్ ఆంధ్ర): వసతి గృహంలో విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించాలని ఎసచవతీతీచఫచవతీతీచ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు అన్నారు. సోమవారం ఎసచవతీతీచఫచవతీతీచ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు హాస్టళ్ల నిర్వహణకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా ఈ వసతి గృహంలో వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. భవనంలో పెచ్చులు ఊడిపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, బోరు పనిచేయకపోవడంతో తీవ్ర నీటి సమస్య ఎదురవుతోందని చెప్పారు. ఈ సమస్యలను విద్యార్థులే తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. వెంటనే జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు వసతి గృహాన్ని పరిశీలించి నూతన భవనం మంజూరు చేయాలని లేదా తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని అలాగే నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎసచవతీతీచఫచవతీతీచ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎసచవతీతీచఫచవతీతీచ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి చరణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చటగా మూడోసారి హుస్నాబాద్ మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరేస్తాం

**గౌరవెల్లిని పట్టించుకోని మంత్రి పొన్నం**

**రెండేళ్లుగా రాష్ట్ర మంత్రిగా పొన్నం హుస్నాబాద్ కు చేసింది ఏమీ లేదు**

**ఎవరి లాభం కోసం హుస్నాబాద్ ను కరీంనగర్ లో కలుపుతారో చెప్పాలి**

**ప్రజా అభిప్రాయం మేరకే హుస్నాబాద్ ను సిద్దిపేటలో కలిపాం**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సోమవారం రోజున బిఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప రెండేళ్లలో జరిగిందేమీ లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల బాకీ కార్డుతో ఇంటింటికి వెళ్తామని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తెలిపారు. హుస్నాబాద్ ప్రజల మద్దతు కార్యకర్తల కృషితో మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ఎన్నికలకు ముందు పిసిసి అధ్యక్షుడి హోదాలో గండిపల్లి ప్రాజెక్టును సందర్శించిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టును పూర్తిగా విస్మరించాడని,గౌరవెల్లి ప్రాజెక్టును నెలల వ్యవధిలోనే పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తానని ఎమ్మెల్యేగా గెలిచిన ప్రస్తుత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లిని పట్టించుకోవడంలేదన్నారు. గండిపల్లి రిజర్వాయర్ ను స్వయంగా సందర్శించి అధికారంలోకి వస్తే వెంటనే పూర్తి చేసి నీళ్ళు అందిస్తామన్న సీఎం రేవంత్ ఇప్పుడు ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. గౌరవెల్లి మిగులు పనుల కోసం రూ. 437 కోట్లు మంజూరు చేయించామని చెప్పుకోవడమే తప్ప ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. రాష్ట్ర మంత్రిగా రెండేళ్ల కాలంగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణానికి చేసిందేమీ లేదన్నారు. 15 రోజులు నెల రోజులకు ఒకసారి హుస్నాబాద్ కి రావడం, ఉదయం వచ్చి హడావుడి చేసి సాయంత్రం వెళ్లిపోవడం తప్ప హుస్నాబాద్ కు మంత్రి ఒరగబెట్టింది ఏమీ లేదనేది ప్రజలకు తెలుసన్నారు. ప్రజాభిప్రాయం మేరకే హుస్నాబాద్ ప్రాంతాన్ని సిద్ధిపేట జిల్లాలో కలిపామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల కు ముందు మళ్లీ కరీంనగర్లో కలుపుతామని, జిల్లాల పునర్విభజన చేస్తామని ప్రకటనలు చేయడం ఎవరి లాభం కోసమో ప్రజలందరికీ అర్థమవుతుందని అన్నారు. పొన్నం ప్రభాకర్ సొంత లాభం కోసమే హుస్నాబాద్ కోహెడ అక్కన్నపేట మండలాలను కరీంనగర్ లో కలుపుతానని అబద్ధపు ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. మిగిలిన ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలను కరీంనగర్లో ఎందుకు కలపాకూడదో చెప్పాలన్నారు. హుస్నాబాద్ పట్టణంలో బీఆరచవతీతీచస్ ప్రభుత్వం హయాంలోనే సమగ్ర అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో మంజూరైన నిధులతో జరిగిన పనులకు ప్రారంభోత్సవాలు చేశారు తప్ప కొత్త పనులను మొదలుపెట్టి పూర్తి చేసింది ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై బాకీ కార్డులను రూపొందించి హుస్నాబాద్ పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ పంచుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని ప్రజలకు వివరిస్తామన్నారు. హుస్నాబాద్ ప్రజల మద్దతుతో గత రెండు పర్యాయాలు ఇక్కడ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని అన్నారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో గతంలో ఉన్న కౌన్సిలర్లతో పాటు కొత్తవారికి ఎవరికి అవకాశం కల్పించాలనే దానిపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయంతోనే కౌన్సిలర్ అభ్యర్థులను ఖరారు చేస్తామన్నారు. పట్టణంలోని టిఆరచవతీతీచస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉండి మున్సిపల్ లోని 20 వార్డులను కైవసం చేసుకునేందుకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ పట్టణ ముఖ్య కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గాజుల రామారం, రావి నారాయణరెడ్డి నగర్ ఆలయ వార్షికోత్సవాలకు ఎంపీ ఈటల రాజేందర్?కు ఆహ్వానం



కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజుల రామారం శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవి ఆలయ వార్షికోత్సవం అలాగే రావి నారాయణరెడ్డి నగర్?లోని శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ కి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ కి వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికలను మర్యాదపూర్వకంగా అందజేశారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, గాజుల రామారం, రావి నారాయణరెడ్డి నగర్ ప్రాంతాల్లో నిర్వహించనున్న ఆలయ వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ పద్ధతుల్లో వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, సాంస్కృతిక విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వార్షికోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## బోరిగాంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



నిర్మల్, జనవరి 19. ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం బోరిగాం గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వలేదని కొరిపెల్లి మల్లికార్జున్ రెడ్డి బంధువులతో కలిసి డిసెంబర్ 25 న ఇంటిపైకి వచ్చి బాత్ రూములో స్నానం చేస్తున్న తనపై దాడి చేశారంటూ గిరిజన మహిళ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ గిరిజన సంఘాలు డిమాండ్ చేసాయి

## సూపర్ మాక్స్ పరిశ్రమ దొంగతనంపై పాత యాజమాన్యం పాత్రపై సమగ్ర విచారణ జరపాలి -- సీఐటీయూ డిమాండ్




కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) సూపర్ మాక్స్ పరిశ్రమలో గత డిసెంబర్ నెలలో జరిగిన సుమారు రూ. 20 కోట్ల విలువైన మిషనరీ భారీ దొంగతనంపై పాత యాజమాన్యం మల్హోత్ర పాత్రపై సమగ్ర దర్యాప్తు చేసి, దోషులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈ. దేవదానం, మండల కన్వీనర్ కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్సీఎల్టీ ఆధీనంలో ఉన్న కంపెనీలో ఇంత పెద్ద ఎత్తున దొంగతనం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఎలాంటి పత్రాలు లేకుండా లారీలలో మిషనరీని హిమాచల్ ప్రదేశ్ వరకు తరలించడం సాధ్యం కాదని, దీనివెనుక పక్కా ప్రణాళికతో కూడిన కుట్ర ఉందని ఆరోపించారు.

జీడిమెట్ల పోలీసులు మిషనరీని హిమాచల్ ప్రదేశ్?లో గుర్తించి సీజ్ చేసి తీసుకొచ్చినప్పటికీ, ఇంకా అసలు సూత్రధారులపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్సీఎల్టీ ఆధీనంలో సెక్యూరిటీ గార్డులు ఉన్నప్పటికీ లారీలకు లారీలు మిషనరీ తరలిపోవడం కార్మికులకు తీరని అన్యాయమని పేర్కొన్నారు. మూడు సంవత్సరాలుగా వేతనాలు, బకాయిలు, నష్టపరిహారం కోసం కోర్టులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ మిషనరీని దొంగచాటుగా తరలించడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండించింది. సూపర్ మాక్స్ కార్మికులకు పూర్తి న్యాయం జరిగే వరకు సీఐటీయూ అండగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

## సర్పంచ్ పై చర్య తీసుకోని పదవి రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

### రేగొండ మాదిగ జాగృతి సంఘం డిమాండ్

రేగొండ,జనవరి 19(విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రానికి చెందిన సర్పంచి వారణాసి మౌనిక బీసీ ఉ పకుల తమ్మల్ల కు బదులు ఎస్సీ తప్పుడు ధృవీకరణ పత్రంతో గెలుపొందిన సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రానికి చెందిన మాదిగ సంఘం నాయకులు, ఓడిపోయిన సర్పంచ్ల భర్తలు గడ్డం సుధాకర్, కోలపాక బిక్షపతి, గజ్జల్ల పైడయ్య, మైస సంజీవ్ (అంబేద్కర్ యువజన సంఘం) కలెక్టర్ కార్యాలయంలో సర్పంచి మౌనిక కు సంబంధించిన స్టడీ సర్టిఫికెట్ ప్రూఫ్ తో పాటు వినతి పత్రాన్ని అందజేశారు అన్నారు. అలాగే మౌనిక బిసి ఉప కులం తుమ్మల్ల కాగా రేగొండ గ్రామపంచాయతీ ఎస్సీ మహిళా కావడంతో మౌనిక భర్త అజయ్ సహకారంతో ఎన్నికలకు ముందు ఎస్సీ తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చిన స్థానిక తహసిల్దార్, కార్యాలయంతోని సిబ్బందిపై చర్యలు తీసుకొని, ఎన్నికను రద్దు చేయాలని వారు కోరినట్లు తెలిపారు. ఇటీవల మౌనికపై స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

# ముత్యాలమ్మ పంచమ వార్షికోత్సవంలో శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు

## సుచిత్రలో భక్తిశ్రద్ధల మధ్య ఆలయ వార్షికోత్సవ వేడుకలు



కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ (సుచిత్ర)లో గల శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి కృప అందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. అలాగే కమిటీ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కూడా సందర్శించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్, సిహెచ్ రాజు, దిద్ది బాలరాజు, ఆచార్యులు, గుమ్మడి మధుసూదన్ రాజు, ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, బాలప్ప, కుంట పద్మ, కల్పన, అరుణ రెడ్డి, శ్రీకాంత్, రమేష్ మంజూల్కర్?తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీతో పరికరాల పంపిణీ**



చేవెళ్ల,జనవరి 19 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం రైతులను కేంద్రంగా చేసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్పష్టం చేశారు. సోమవారం చేవెళ్ల పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలో చేవెళ్ల, శంకర్?పల్లి, షాబాద్?, మొయినాబాద్? మండలాలకు చెందిన 68 మంది రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై మంజూరైన పరికరాలను ఎమ్మెల్యే యాదయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు ఆర్థికంగా బలోపేతం కావడమే ప్రభుత్వ ప్రధాన ఆశయమని అన్నారు. రైతును రాజుగా గౌరవించే విధానంతోనే పాలన సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు సమర్థవంతంగా వినియోగించి ఉత్పాదకత పెంచుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు సంబంధిత ప్రొసీడింగ్స్?ను అందజేశారు. చేవెళ్లలో ఆధునిక సదుపాయాలతో వ్యవసాయ కార్యాలయ భవనం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, సురేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, యాదగిరి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ సాంకేతిక విభాగ అధికారి పద్మజ, ఏడీజే సురేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్?తో పాటు ఇతర మండలాల వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు హాజరయ్యారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు విస్తృత అవగాహన

## అరిస్--అవేక్ కార్యక్రమంలో భాగంగా పేట్ బషీరాబాద్‌లో రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ





పేట్ బషీరాబాద్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరిస్--అవేక్ కార్యక్రమంలో భాగంగా తేది 19-01-2026న పేట్ బషీరాబాద్ పరిధిలోని రెజొనెన్స్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి రోడ్డు పై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశం, ట్రాఫిక్ నియమ నిబంధనల ప్రాధాన్యత వంటి విషయాలను స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రత విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసు అధికారులు సూచించారు.

రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ప్రశ్నోత్తర పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలు విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడంలో కీలకంగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. విజయవర్ధన్, రవాణా శాఖ వాహన పరిశీలకుడు కిరణ్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని వారు పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని కళాశాల యాజమాన్యం అభిప్రాయపడింది.

# రుక్మాంగద రెడ్డి మరణం

**- సాహిత్య లోకానికి తీరని లోటు**

**- జేఏసి చైర్మన్ సదానందం గౌడు**



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), జనవరి 19 పరిచయం అక్కరలేని తెలంగాణ సాహితీ దిగ్గజం శ్రీ యెన్నం రుక్మాంగద రెడ్డి గారి మృతి సాహిత్య లోకానికి తీరని లోటని కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రుక్మాంగద రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. వెల్దండ మండలానికి చెందిన రుక్మాంగద రెడ్డి గొప్ప కవి, రచయిత, విమర్శకులు, ఉపన్యాసకులు, నాటకకర్త, రేడియో విఖ్యాత వ్యక్తి, ఉత్తమ ఉపాధ్యాయుడిగా తెలంగాణ సాహిత్యానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పద్య పఠనంలో మహా ఘనపాటి అయిన ఆయన గంభీరమైన కంచు కంఠంతో శ్రోతలను ఆకట్టుకున్నారని తెలిపారు. ఆయన లేని లోటు సాహిత్య లోకంలో ఎప్పటికీ తీరదని సదానందం గౌడు ఆవేదన వ్యక్తం చేశారు.

# ధర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా సహకరిస్తున్న అధికారులు

**-ప్రభుత్వ భూమి కబ్జా చేసిన ఇటుక బట్టీ ద్వారా పంట పొలాలకు నష్టం..**

**-భయబ్రాంతులకు గురిచేస్తున్నా నిర్వాహకుడు..చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా అధికారులు..**



జగిత్యాల జనవరి 19 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మల్యాల మండలం రాజారాం గ్రామంలో జగిత్యాల లోని గోవింద్ పల్లెకు చెందిన భారతపు శేఖర్ అనే వ్యక్తి ప్రభుత్వ భూములను, నాళాలను మరియు ప్రైవేటు వ్యక్తుల స్థలాలను ఆక్రమించి ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఇటుక బట్టీల నుండి వచ్చే దుమ్ముదూలి వలన పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అంతేకాకుండా ూ కల్వర్టులను ఆక్రమించి మట్టి పోయడంతో వర్షాకాలం అవి నిండుకొని పంట పొలాలు నీటిలో మునిగిపోతున్నాయి. పంటలు చేతికి రాని పరిస్థితి నెలకొంది.

# లక్ష్మణచాంద మండలాధికారులను కలిసిన నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం

నిర్మల్, జనవరి 19, ( విజన్ ఆంధ్ర ) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలో నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రెస్ క్లబ్ మర్యావర్గ సభ్యులు మండలాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ప్రజా సమస్యలపై స్పందించాలని ఇరువురు సహకరించుకోవాలని కోరారు



# మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి



కాగజ్ నగర్ జనవరి19 (విజన్ ఆంధ్ర) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం ముత్యంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన ప్రోగ్రామ్?ను ఎంపీడీవో కోట ప్రసాద్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. అంతేకాకుండా, బోరు బావి నుండి వచ్చే వృధా నీరు రోడ్డు పై రావడం గమనించారు. దీని పై బోరుబావి పరిసరాల్లో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలని కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో సిఎం కప్ రెండవ విడత గ్రామీణ క్రీడల్లో భాగంగా వాలీబాల్ పోటీలకు శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గావుడె హన్మంతు, కార్యదర్శి రమేష్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపల్ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**

**- బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఇబ్రహీంపల్లి వార్డు కాంగ్రెస్ నేతలు, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్**

చేవెళ్ల,జనవరి 19 (విజన్ ఆంధ్ర): రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని, ఆ దిశగా బీఆర్?ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి దిశానిర్ధేశం చేశారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్‌పరిధి ఇబ్రహీంపల్లి వార్డులోని అట్లాస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇబ్రహీంపల్లి వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు దాదాపు 25 మంది మాజీ సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎండీ జాహెద్ ఆధ్వర్యంలో, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ నాయకుడు మిట్ట వెంకట రంగారెడ్డి, ఆయన సతీమణి మిట్ట లతారంగారెడ్డి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి సబితారెడ్డి బీఆర్ఎస్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని యావత్ తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ విధానాలు నచ్చకనే భారీ మొత్తంలో పార్టీని వీడి గులాబీ గూటికి

చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఖాలేద్, సలీం, షాహెద్, రియాజ, ముస్తఫా, మహ్మద్‌నహీం, కైసర్, ఆసిఫ్, మహ్మద్?ఫర్హాన్?, మహ్మద్‌ఖలీల్, అద్నాన్, మహ్మద్‌సలీం, చేవెళ్ల మార్కెట్?కమిటీ మాజీ చైర్మన్, బీజేపీ నాయకుడు మిట్ట వెంకట రంగారెడ్డి, ఆయన సతీమణి మిట్ట లతారంగారెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొల్ల ప్రభాకర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు తలారి యాదయ్య, బేగరి అనిల్, రామగౌడ్, దశరథ్, స్వామిగౌడ్, సత్యనారాయణ గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ దాతర్, కుమార్, ముజీబ్, అబ్దుల్‌ఘని, చాకలి కృష్ణ, ప్రశాంత్, బేగరి నర్సింలు, బ్యాగరి సుదర్శన్, ఊరడి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల బాధితుల గాథలతో 'జాగ్రత్తతో రాకెండి' సదస్సు: నిర్లక్ష్యం తప్పితే కుటుంబాలు అంధకారంలో

**బాలానగర్ డీసీపీ రితీరాజ్ హెచ్చరిక: చిన్న వయసు వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, తప్పుదారి డ్రైవింగ్ వంటి నిర్లక్ష్యాలు ప్రాణాలపై ముప్పు, ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలి**





కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) బాలానగర్ పోలీసులు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వినూత్న అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం హెచ్?ఏఎల్ కమ్యూనిటీ హాల్?లో బాలానగర్ ఇన్?స్పెక్టర్ నర్సింహ రాజు ఆధ్వర్యంలో "జాగ్రత్తతో రాకెండి" రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల యాజమాన్యం సహకారంతో వాహనదారులకు డీసీపీ రితీరాజ్ హెల్మెట్లు పంపిణీ చేశారు. సదస్సులో రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొని తమ వ్యక్తిగత గాథలను పంచుకున్నారు. ప్రమాద బాధితురాలు వందన, తన సోదరుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగిన ప్రమాదం తమ కుటుంబాన్ని ఎలా ఛిన్నాభిన్నం చేసిందో కన్నీరు పెట్టి వివరించారు. ఒక్క చిన్న నిర్లక్ష్యం రెండు కుటుంబాల భవిష్యత్తును క్షీణం చేయగలదని, అందరూ విధిగా రోడ్డు నియమాలు పాటించాల్సిందని ఆమె ఆకలించారు. డీసీపీ రితీరాజ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు నివారించడమే 'జాగ్రత్తతో రాకెండి' సదస్సు ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు 3,000 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితిలో దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇది అత్యంత బాధాకరమని చెప్పారు. చిన్న వయసు వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, తప్పుదారి డ్రైవింగ్, రక్తసంచార సూచనలను ఉల్లంఘించడం వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రాణాలకు ముప్పు అని హెచ్చరించారు. రోడ్డు నియమాలను ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. "పోలీసుల లక్ష్యం జరిమానాలు విధించడం కాదు, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవడం మా ప్రధాన ధ్యేయం. ఈ 'జాగ్రత్తతో రాకెండి' సందేశం ప్రతి ఇంటికి చేరాలి" అని డీసీపీ రితీరాజ్ తెలిపారు. సదస్సులో కూకట్?పల్లి ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, ట్రాఫిక్ ఏసీపీ గిరి ప్రసాద్, శాంతి ఉ క్రమం ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్?పల్లి వాహన తనిఖీ అధికారి శ్రీను బాబు, రవాణా సవజో మేనేజర్ హరినాథ్, బాలానగర్ పోలీస్ రైడ్ ఇన్?స్పెక్టర్ నాగమణి, స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు మరియు పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు ఏళ్ల వయసులో జాతీయ చెస్ వేదికపై తెలంగాణకు గర్వకారణం

**80కిపైగా పతకాలు, జాతీయ స్థాయిలో 9వ స్థానం సాధించిన లిటిల్ చెస్ ఛాంపియన్ షేక్ షాజ్వా చిన్న వయసూ పదునైన మేధస్సూ చెస్ పావులతో ప్రత్యర్థుల గుండెల్లో ఓటమి భయాన్ని నింపే అసాధారణ ప్రతిభ**

**ఆమెనే లిటిల్ చెస్ ఛాంపియన్ షేక్ షాజ్వా. వయసు కేవలం ఆరు సంవత్సరాలు (6) అయినా, చెస్ బోర్డు మీద మాత్రం అనుభవజ్ఞులకే సవాల్ విసురుతోంది**



కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) 126 జగద్గిరిగుట్ట డివిజన్, భూదేవి హిల్స్‌లో నివసిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్న షేక్ సాజిత్, షేక్ ఘోరీల కూతురైన షేక్ షాజ్వా, సికింద్రాబాద్?లోని సెయింట్ ఆన్స్ స్కూల్?లో యూకేజీ చదువుతోంది. చిన్ననాటి నుంచే చెస్ ఆటపై ఉన్న ఆసక్తితో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో తన ప్రతిభను చాటుతూ ఇప్పటి వరకు సుమారు 80కి పైగా పతకాలను సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇటీవల అస్సాం రాష్ట్రంలో ఆల్ అస్సాం చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ జాతీయ స్కూల్ చెస్ ఛాంపియన్ షిప్ -- 2025 (అండర్-7) పోటీల్లో పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టాపర్?గా నిలవడమే కాకుండా, జాతీయ స్థాయిలో 9వ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా చింతల్?లోని బీఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ సాజిత్ ఆధ్వర్యంలో, బీఆరచవతీతీచస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని చెస్ ఛాంపియన్ షేక్ షాజ్వా కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారి షేక్ షాజ్వాను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ,

"చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన షేక్ షాజ్వా భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. చెస్ క్రీడలో ఆమె మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ, ఆమె ఉజ్వల భవిష్యత్తుకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి" అని తెలిపారు. ఇదిలా ఉండగా, రాబోయే రోజుల్లో తన మేధాశక్తి, క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకుని యంగ్ గ్రాండ్ మాస్టర్?గా నిలవడమే తన లక్ష్యం అని షేక్ షాజ్వా ఎమ్మెల్యే కి ధీమాగా తెలియజేయడం విశేషం.

# ఎల్లమ్మ--మల్లన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యం: ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు



కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ 296వ డివిజన్ శంభీపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మల్లన్న-ఎల్లమ్మ తల్లి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని, దేవదేవతల ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన వల్లే మనిషికి మానసిక ప్రశాంతత, జీవన సంతృప్తి లభిస్తాయని అన్నారు. ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, భక్తిశ్రద్ధలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఎల్లమ్మ-మల్లన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి పనులకు భూమి పూజ

### చేసిన అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ
### ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపిన పలు డివిజన్ల కు చెందిన కాలనీవాసులు



నిజామాబాద్ జనవరి19:( విజన్ ఆంధ్ర ) అర్బన్ అభివృద్ధి లక్ష్యంగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తూ డివిజన్ కు కోటి రూపాయల చొప్పున రోడ్లు డ్రైనేజీ ఇతర అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసినట్లు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి పథకం ద్వారా నగరంలోని 19 డివిజన్ పరిధిలోని రోడ్ నెంబర్ 5 లో భూమి పూజ నిర్వహించినట్లు ఆయన అన్నారు. అదేవిధంగా 20 డివిజన్ ఎల్లమ్మ గుట్ట, 36వ డివిజన్ నాందేవ్ వాడ, 34 వ డివిజన్ మిర్చి కాంపౌండ్, 49వ డివిజన్ శ్రీదేవి టాకీస్ రోడ్డు, 50 డివిజన్ పరిధిలోని గురుద్వార్ దగ్గర, 27వ డివిజన్ పరిధిలోని వర్ని చౌరస్తా ప్రాంతాల్లో, 8 వ డివిజన్ పరిధిలోని బంగారు మైసమ్మ గుడి మరియు సాయి నగర్ రోడ్ నెంబర్ 2, 46వ డివిజన్ పరిధిలోని ముదిరాజ్ గల్లీ ( పోచమ్మ గల్లి ), 44వ డివిజన్ పరిధిలోని ఖలీల్ వాడి ప్రాంతాల్లో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర అభివృద్ధి లక్ష్యంగా తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన రోడ్లు, నాణ్యమైన డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు ఈ ప్రత్యేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో అర్బన్ నియోజకవర్గాన్ని దేశంలోనే కాకుండా రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ మరియు ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి మరియు పబ్లిక్ హెల్త్ ఎఈ లు శివకృష్ణ మరియు శంకర్ పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

### ....... తెలంగాణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షురాలు శేర్ నవీన పటేల్ విజ్ఞప్తి

రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థులకు పెండింగులో ఉన్న రూ.8158 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షురాలు శేర్ నవీన పటేల్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సకాలంలో ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో చెలగాటమాడుతోందని, పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల్లో వివిధ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం పై కోర్సుల్లో చేరెందుకు సంబంధిత సర్టిఫికెట్లను ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయనీ, పూర్తిగా ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లను ఇస్తామంటూ యాజమాన్యాలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని తెస్తున్నాయని తెలిపారు. గత బిఆరఎస్ ప్రభుత్వం మూడేళ్ళు, అలాగే ఈ ప్రభుత్వం రెండేళ్ళు మొత్తం ఐదు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పెండింగ్ బకాయి నిధులను విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఇటీవల అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని తెలంగాణ విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షురాలు శేర్ నవీన పటేల్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి బండారి శ్రీనివాస్ పరామర్శ



వేములవాడ ఆర్ సి జనవరి 19 (విజన్ ఆంధ్ర) వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి అనిల్ గత 11 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించగా, విషయం తెలుసుకున్న బిఆరఎస్ (టిఆరఎస్) నాయకుడు బండారి శ్రీనివాస్ బాధితుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనిల్ అకాల మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన భార్య, ఇద్దరు కుమార్తెలు మరియు కుమారుడిని ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, తన వంతు తక్షణ సహాయంగా 25 కేజీల బియ్యం బస్తాను అందజేశారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ పేద కుటుంబాన్ని ప్రభుత్వం మరియు దాతలు ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

### ఆంధ్రప్రభ క్యాలెండర్ ఆవిష్కరించిన స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి

నర్సాపూర్ 20 జనవరి (విజన్ ఆంధ్ర) నియోజకవర్గం పరిధిలోని హత్నూర మండల స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం నాడు ఎస్సైఆధ్వర్యంలో ఆంధ్రప్రభ క్యాలెండర్ ఆవిష్కరించి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాలను నిత్య చైతన్యంతులను చెస్తు,ప్రజలకు– ప్రభుత్వంకి మధ్య వారధిగ పని చెస్తున్నా ఆంధ్ర ప్రభ వార్తలు నిజాన్ని నిర్భయంగా ప్రజలకు ప్రచారిస్తూస్తు సంచలనాత్మక వాస్తవాలు ప్రతిభింబించెల వార్త కథనాలు సమాజం కి అందిస్తున్నారని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహా న్యూస్ ప్రతినిధి పోచ గౌడ్ విజన్ ఆంధ్ర ప్రతినిధి మద్దెల పోచన్న ముచ్చర్ల గ్రామ సర్పంచ్ బేగరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

### వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

### పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, జనవరి 19 : (విజన్ ఆంధ్ర )ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. బోధన్ పట్టణంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు సోమవారం బోధన్ లోని రోటరీ భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి రూ. కోటీ 99 లక్షల విలువ చేసే వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. పట్టణ మహిళా సంఘాలకు మొట్ట మొదటిసారి తమ ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కింద నిధులను కేటాయించిందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇతోధిక తోడ్పాటు గురించి ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సమాఖ్య ప్రతినిధులు ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు. బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్ యూనిఫాంల స్టిచింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి వాటిని సైతం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం రుణాలను కూడా అందజేస్తున్నామని తెలిపారు. ఎంబ్రాయిడరీ వర్క్ నైపుణ్యం కలిగి ఉన్న మహిళా సభ్యులకు కుట్టు యంత్రాలు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. రుణాలతో పాటు మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తోందని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వడ్డీ లేని రుణాలను ఇతర అవసరాలకు మళ్లించకుండా, లాభాలను అందించే వ్యాపారాలలో పెట్టుబడిగా వినియోగించాలని హితవు పలికారు. ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆలోచనలతో ప్రణాళికాబద్ధంగా అంకిత భావంతో కృషి చేస్తే అనూహ్య రీతిలో ఆర్థిక విజయాలు సాధించవచ్చని అమెజాన్ వంటి వ్యాపార సంస్థల విజయాల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ ఉటంకించారు. అయితే, ఎంత ఉత్సాహంగా రుణాలు తీసుకుంటున్నారో, అంతే ఉత్సాహంతో తిరిగి చెల్లించేందుకు చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రతి మహిళా సభ్యురాలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యం దిశగా ముందుకు సాగుతారని సూచించారు. కేవలం ఆర్థిక ప్రగతి మాత్రమే కాకుండా సామాజిక అభివృద్ధిని సైతం సాధించేలా మహిళలను చైతన్యవంతులను చేయాలని సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. సంఘాల కార్యకలాపాల నిర్వహణను పకడ్బందీగా పర్యవేక్షించాలని, తీర్మానాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీఆర్డీఏ సాయాగౌడ్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, పట్టణ మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ ఖిల్లా పర్యాటక అభివృద్ధికి చర్యలు శూన్యం ?

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి. )జనవరి 19:- నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక కేంద్రంలోని 1059 లో ఏర్పడ్డ అల్ల కొండ ఏ పర్యాటక కేంద్రంగా గుర్తించాలని అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితికి చెందిన గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్,అధ్యక్షులు భూసం సత్య నారాయణ,వర్కింగ్ చైర్మన్ బి.ఆర్. నర్సింగ్ రావు,సంయుక్త కార్య దర్శులు ఏస్.సంతోష్ కుమార్, నవీన్ కుమార్, డి.పవన్, బి.నరేష్ కుమార్, జిల్లా పర్యాటక అధికారుల్ని కోరుచున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన ఖిల్లా లో పూర్వ కట్టడాలు చెట్లు మొలచి పగుళ్ళ వచ్చి శితిలమౌతున్నాయని " అగట్లో అన్ని ఉన్న - అల్లుడి నోట్లో శని " అన్నాట్లుగా ఉందని వారు విమర్శిం చారు.ఖిల్లాలో పెరుక పోయిన ముల్లపొదల తోగింపు లు చెయ్యాలని పూర్వపు నిజా మాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మశీతును "అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి ద్వారా తేది 01-07-2024 మరియు 21-10-2024 న విజ్ఞప్తి చేయగ డి.ఆర్.డి.ఏ అధికారి లేఖ నం ూ2/ జు+ూ/06/ 2024, తేది 12 -07-2024 మండల అధికారు లకు మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం కింద ప్రతి పాధన లు సిద్ధం చేయాలని బాల్కొండ మండల అధికారులకు ఆదేశాల జారీ చేసారు.కాగ 2025-26 వార్షిక ప్రణాళిక లో బాల్కొండ గ్రామ సభ 25 శుక్రవారం నిర్వ హించగ సభలో ఖిల్లా పర్యాటక అభివృద్ధి గురించి చర్చ కూడా జరగడం తో 2024 అక్టోబర్ 28 సోమ వారం మండల అభివృద్ధి అధి కారి విజయేంద్ర రెడ్డి, మండల ఉపాధి హామీ అధికారిని ఇందిర, బాల్కొండ మేజర్ గ్రామ పంచా యతీ ప్రతినిధి ప్రభాకర్ ఖిల్లాను సందర్శించి ఖిల్లా లో పెరుక పొయిన పిచ్చి మొక్కలను తొలగింపు ప్రతిపాదనల అంచనా లను పరిశీలన చేసారు. అల్లకొండ ఖిల్లా ని పర్యాటక కేంద్రం చేయా లని "అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి ద్వారా" పూర్వపు



ఆర్. డి. ఓ రాజ గౌడ్ ను కోరడంతో వెంటనే స్పందించి నిజామాబాదు జిల్లా కలెక్టర్ కు ఎల్. ఆర్. నేం ఏ4/66/2025, తేదీ 07-01-2025, లేఖ వ్రాసా రని,పైగా ఈ విషయం పై జిల్లా పర్యటన శాఖ అధికారుల్ని ఎన్నో సార్లు కోరిన పట్టించు కోవడం లేదని పురా వస్తు శాఖ తీరు ఎలా ఉందంటే " అమ్మ పెట్టదు (పురా వస్తు శాఖ )- అడుక్కో నివ్వదు " అనే (పర్యాటక శాఖ)" తీరును పై రెండు శాఖలు అవలంబిస్తున్నా రని అల్లకొండ ఖిల్లా పరిరక్షణ కమిటీ వారు విచారం వ్యక్తం చేసారు.ఇది ఇలా ఉండగ తేదీ 22-10-2024 మంగళవారం రోజున రాష్ట్ర పురావస్తు శాఖ అధికారుల బృందం ఖిల్లా లో మరమత్తులు గురించి అధ్యయనం చేశారని,అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి వివరించారు.ఇప్పటికైనా రాష్ట్ర పురా వస్తు శాఖ, పర్యాటక శాఖల వారు సంయుక్తంగా బాల్కొండ ఖిల్లాను పర్యటన కేంద్రంగా గుర్తించాలని రాష్ట్ర ముఖ్య మంత్రికి, భారత దేశ ప్రధాన మంత్రికి పంపిన వినతి పత్రంలో అల్లకొండ ఖిల్లా పరి రక్షణ సమి తికి చెందిన గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్, అధ్యక్షులు భూసం సత్య నారాయణ, వర్కింగ్ చైర్మన్ బి.ఆర్.నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శులు సత్వవే సంతోష్ కుమార్,నవీన్ కుమార్,డా, దాసరి పవన్, బి.నరేష్ కుమార్, సి. యం. మరియు పి. యం. కు పంపిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేసారు.

# బాల్కొండ తపాలా కార్యాలయమే డుల్లైనా ?

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) జనవరి 19:- గత సంవ్సరం నుండి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులకు బాల్కొండ కు తపాల కార్యాలయ భవనం మంజూరి గురించి "అల్లకొండ ఖిల్లా పరి రక్షణ సమితి " మరియు తెలంగా ణ శ్రీ సోమ క్షత్రియ "నకాష్ సంఘశీ " బాల్కొండ వారు సంయుక్తంగా నిజామాబాదు పార్లమెంట్ సభ్యులకు విజ్ఞప్తులు చేయగా వెంటనే స్పందించిన ఎంపీ అర్వింద్ నూతన భవనాల మంజూరుకు సంబంధిత మంత్రి జ్యోతిరాధిత్య సింధియా స్పందించి సత్వరమే నందిపేట, బాల్కొండ మరియు భీంగల్ మండల కేంద్రాల్లో నూతన తపాలా కార్యాలయాల భవనాల నిర్మాణాలకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నిజామాబాదు సీనియర్ సూపరిటెండెంట్ తపాలా శాఖ ఏ చెర్యలు తీసుకోవడం లేదనే విమ ర్శలు వస్తున్న యని బాల్కొండ తపాల శాఖ కు స్వంత భూమి కూడా ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తూ బాల్కొండ లో వెంటనే బాల్కొండ లో భావన నిర్మాణం చేయాలని "అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి" గౌరవ అధ్య క్షులు గొల్ల మల్లేష్, అధ్యక్షులు బుసం సత్య నారా యణ, కార్యనిర్వహక అద్యక్షులు బి. ఆర్.నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శులు సత్వవే సంతోష్ కుమార్,డా, దాసరి పవన్, బి.నరేష్ కుమార్,తెలంగాణ శ్రీ సోమ / ఆర్య క్షత్రియ "నఖాష్" సంగం బాల్కొండ అద్యక్షులు బి.గంగా ధర్, కార్యదర్శి బి.ఆర్. నర్సింగ్ రావు కోరుచు,జిల్లా తపాలా శాఖ వారు బాల్కొండ లో భవన నిర్మాణం గురించి ఎలాంటి చెర్యలు తీసుకోవడం లేదని రావు ఆవేదన వ్యక్తం చేసారు.

## నూతన రోడ్డు నిర్మాణం దేవుడి కెరక కనీసం మరమ్మత్తులు కూడా నోచుకోని వైనం



విజన్ ఆంధ్ర జనవరి 19 రాయికల్: రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి వెళ్లే రోడ్డు వేసి సంవత్సరాలు గడుస్తుంది కాలక్రమమైన రోడ్డు గుంతలు ఏర్పడి కనీసం రెండు పై ప్రయాణం చేసే అవకాశం కూడా లేకుండా పోయి రోడ్డు పక్కనుండి మట్టి రోడ్డుపై ద్విచక్ర వాహనాలు వెళ్లాల్సి పరిస్థితి ఏర్పడింది. గడిచిన మూడు నెలల వ్యవధిలో రెండుసార్లు ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించిన గ్రామస్తులు ఇప్పటివరకు అధికారుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఇక మా సమస్యలను ఎవరికి తెలియజేయాలి అని సతమతమవుతున్న గ్రామ ప్రజలు. ఎన్నికల సమయంలో అభివృద్ధి మంత్రంగా ముందుకు తీసుకెళ్తామని గ్రామాలకు వచ్చి హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులకు గ్రామానికి వచ్చే రహదారి దుస్థితి కనబడట్లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## బాల్కొండ భవిత సెంటర్ ఫిజియోథెరపీ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్‌లి**

లికుకునూరుపల్లి, జనవరి19,విజన్ ఆంధ్ర :గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, శివలింగు సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం కర్ణాకర్ చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు నాణ్యమైన చీరలను పేద మహిళలకు అందిచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

## ఇందిరమ్మ చీరలను పంపిణి చేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు

లికుకునూరుపల్లి, జనవరి 19,విజన్ ఆంధ్ర:గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, శివలింగు సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం కర్ణాకర్ చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు నాణ్యమైన చీరలను పేద మహిళలకు అందిచడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.

## సిరిపురం లో మద్యపాన నిషేధం అమలు చేయాలి



మర్పల్లి జనవరి 19 (విజన్ ఆంధ్ర): గ్రామంలో మద్యం విచ్చలవిడిగా విక్రయించడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలు మద్యానికి బానిసై ప్రతిరోజు గొడవలు పడుతూ రోజు కూలి నాలి చేసిన డబ్బులను మద్యానికి పెట్టడంతో ఆర్థికంగా చిదిగిపోతున్నారని ఉద్దేశంతో మండలంలోని సిరిపురం గ్రామంలో పూర్తిగా మద్యం బెల్టు షాపులు మూసివేసి మద్యపాన నిషేధం చేయాల్సిందిగా సోమవారం సిరిపురం గ్రామపంచాయతీ కార్యదర్శి కి గ్రామంలోని యువత, పెద్దల సమక్షంలో అందరూ సంతకాలు చేసి పంచాయతీ కార్యదర్శి కి అందించారు. గ్రామంలో మద్యం ఏరులై పారుతుండడంతో ప్రతి ఒక్కరు తాగుడు కి బానిసలై సర్వస్వం కోల్పోతున్నారని. బెల్ట్ షాపులు మూతపడితే కొంతమేరకైనా ఆ తీవ్రత తగ్గుతుందని అందుకే బెల్ట్ షాపులు మూసివేయాలని నిర్ణయం తీసుకున్నామని గ్రామస్తులు యువకులు తెలిపారు. త్వరలోనే గ్రామసభ ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుందామని పంచాయతీ కార్యదర్శి హామీ ఇచ్చారు.

# గురుపాదుక దర్శనానికి తరలిరండి

కాగజ్ నగర్ జనవరి 19(విజన్ ఆంధ్ర): కోమరంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండల కేంద్రం లో జరిగే జగద్గురు రామనందచార్య శ్రీస్వామి నరేంద్ర చార్యజీ మాహరాజ్ యొక్క పాదుక దర్శనం కార్యక్రమం నేడు అనుకోడ కోమరంభీం చౌరస్తా నుంచి చింతలమానేపల్లి మాస్టర్ మైండ్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు.అనంతరం మాస్టర్ మైండ్ స్కూల్ లో రామనందచార్య నరేంద్ర చార్యజీ పాదుక దర్శనం ఉపాసక్ ధిక్ష గురుపూజ హారతి కార్యక్రమం ప్రవచనం భక్తీధీక్ష దర్శనం ఉంది భక్తులు ఆధికసంఖ్యలో పాల్గొన్ని ఈకార్యక్రమంను విజయవంతం చేయాగలరని సిర్పూర్ నియోజకవర్గం లోని చూట్టు పక్కల గ్రామాల్లో రామనందచార్య భక్తులు ప్రచారం చేశారు ఈ కార్యక్రమనికి అందరూ ఆహ్వానితులే అని రామనందచార్య నరేంద్ర చార్యజీ సేవ భక్త మండలి ఆసిఫాబాద్ జిల్లా నిరిక్షక్ కళిదాస్ గ్యార్ జిల్లా ఆధ్యక్షుడు రజేదంర్ బోరుకుటే మాజీ జిల్లా ఆధ్యక్షుడు పండరి చాప్లే రామనందచార్య నరేంద్ర చార్యజీ భక్తులు ఓక ప్రకటన లోతేలిపారు.

# కొత్త సర్పంచులు వచ్చినా పాత బోర్డులు మార్చరా




తెలకపల్లి, జనవరి 19(విజన్ ఆంధ్ర) ప్రస్తుతం కొత్త సర్పంచులు ఎన్నికై ప్రజా పాలన సాగిస్తున్నారు మండల కాంప్లెక్స్ లో పాత సర్పంచుల పేర్లు గల బోర్డులు దర్శనమిస్తుండడం పట్ల పలు విమర్శలు వస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త సర్పంచుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

# జోర్ధార్ గ కొనసాగిన శ్రీ చిలుకల చిన్నమ్మ జాతర

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) జనవరి 19 :–నిజామాబాదు జిల్లా బాల్కొండ మండలంలోని శ్రీరాంపూర్ లోని శ్రీ చిలుకల చిన్నమ్మ జాతర మౌని అమావాస్య రోజైన ఆదివారం ఘనంగా జరిగింది. యాత్రలో భాగంగా శ్రీరాంపూర్ పెద్ద మనుషులు చేపలు పట్టే వలలో అమ్మవారిని ఊరేగిస్తూ పలు విధుల గుండా ఉరే గించారు ఈ జాతరలో తెలంగా ణ,ఆంధ్ర ప్రదేశ్ మరియు మహారాష్ట్ర లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఐదు కిలోమీటర్ల పొడవు నా బార్లు తీసి అమ్మవారిని దర్శించు కున్నారు. పురాణ గాథ పూర్వం దండకారణ్యమైన ఈ ప్రాంతం గోదావరి నది తీరంలో ఉంది ఈ ప్రాంతంలో భయంకర మైన రాక్ష సులు నివసించే ప్రాంతం కావడం వల్ల శ్రీ సీతా రామ, లక్ష్మణ,హనుమంతులతో 14 సంవత్సరాలు వన వాసం చేస్తూ ముందుగా రాంపూర్,( నేటి శ్రీరాంపూర్) సంగెం, రత్నా పూర్,ద్వారా కుశా సూర్ గ్రామా లన్ని గోదావరి నదిని ఆనుకొని ఉండేవి,ఇక్కడికి కొద్ధి దూరంలో సోన్న అనే గ్రామంలోవేద పండి తులు గోదావరి నది తీరంలో ఉదయం సాయంత్ర సమ యాల్లో యజ్ఞ యాగాలు నిర్వహించే సమయంలో కుశాసురుడనే రాక్షసుడి అనుచరులు వేద బ్రాహ్మ ణుల యజ్ఞ యాగాలకు ఆటంకాలు ఆటంకం కలిగించే వారట ఇది తెలుసుకున్న శ్రీ రామ లక్ష్మణులు ఒక రోజు సంధ్య సమయంలో పూజలు చేస్తూ ఉండగా కుశాసురుడనే రాక్షసుడి అనుచరులు రామ లక్ష్మణుల పూజకు ఆటంకం కలిగించగా శ్రీ రామ,లక్ష్మణ, హను మంతులతో. రాక్షసులతో బీకర యుద్ధం అనంతరం లక్ష్మణుడు సోమ్మ సిల్లిపోవడంతో రాములవారు ఆందోళన చెంది కైలాస పర్వ తంలో ఉన్న సంజీవిని మొక్కను తీసుకు రమ్మని హనుమంతుణ్ణి ఆదేశించ డంతో,హనుమంతుడు సకాలంలో రాలేక పోవడంతో సీతారాముల వారు శివుని ప్రార్థిస్తూ "గోదావరి లోని ఇసుక లింగాన్ని "ప్రతిష్టించి ప్రాణప్రతిష్ట చేయాగ లక్ష్మణుల వారు మూర్చ నుండి మేలుకోవడం,ఈ లోపున హనుమంతుల వారు మృత సంజీవిని పర్వతాన్ని తీసుకొని రాగా హనుమంతుని రాకను చూసి ఆ పర్వతాన్ని మీ శక్తి యుక్తులతో దూరంగా విసిరివేయాలని కోరగా ఆ "మృత సంజీవ"ని పర్వ తాన్ని ఇక్కడికి సమీపంలోని" ఖుదువాన్ పూర్" లో తలకిందులుగా పడటంతోఆ బీకర శబ్దంతో పక్కనే ఉన్న రాంపూర్ గ్రామంలోని లో ఉన్న చిలకలు చిన్నవ్వ విగ్రహం కళ్ళు తెరిచి ప్రళయం సృష్టించడంతో గ్రామంలోని ప్రజలు ఆందోళన చెంది ఆలయానిక వెల్లి అమ్మవారిని శాంతించమని వేడుకోవడం తో అమ్మ వారు శాంతించినట్లు ఆ వెంటనే వచ్చే మౌని అమా వాస్య రోజున ఈ ఈ ఆలయానికి గంగ నీళ్లతో శు ద్ధి చేసిన తర్వాత ప్రతి సంవత్సరం మౌని అమావాస్య రోజు జాతర చేయాలని అమ్మవారు గ్రామస్తుల కు తెలిపినట్లు చరిత్ర ఆధారం వల్ల తెలుస్తుంది.ఇక శ్రీ రామ లక్ష్మణ, హనుమంతులతో. రాక్షసులతో బీకర యుద్ధం అనంతరం కుశాసురుడనే రాక్షసుడితో పాటు వారి అనుచరులను వధించడంతో కుశాసురుడు అనే రాక్షసుడు కోన ఊపిరి తో ఉండగ " రామ నీ రాక వళ్ళ నా జన్మ ధన్యమైందని నీ చేతుల మీదుగా ప్రాణాలు విడువటం నాకు మోక్షం లభించిశీదని " నా పేరు మీద ఈ ప్రాంత ప్రజలు పిలుచుకొనే విధంగా నామకరణం చెయ్యాల ని శ్రీ సీతా రాముల వారిని వేడుకొనడంతో "కుశాసుర్ " అని నామకరణం చేసినట్లు తెలు స్తుంది. ఆనాటి గ్రామంమే నేటి వాడుకలో కుస్థాపూర్ (గోదా వరి వరద నీటిలో ముంపు గ్రామం) ఈ కుసాసూర్ గ్రామానికి కొద్దిగా దూరంలోనే రాంపూర్,( నేటి శ్రీరాం పూర్) ఉ ండడం వల్ల శ్రీ సీతారామ లక్ష్మణ వారు రాంపూర్ గ్రామంలో సంచారం చేయడం వల్ల ఈ గ్రామాన్ని శ్రీరాంపూర్ గా పేరు పెట్టుకుని పిలుచు కున్నట్లు ఆనాటి చరిత్ర ఆధార వల్ల తెలుస్తోంది.ఇలా పూర్వం నుండే ఆ ఊరి గ్రామస్తులు శ్రీ రాంపూర్ గ పేరుతో పిలుచుకుంటున్నట్టు చరిత్ర ఆధారం వల్ల తెలుస్తుంది.కాగా 1963 లో భారతదేశ మొట్టమొదటి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ పోచంపాడు ప్రాజెక్టును బహుళార్ధక భారీ నీటి పారుదల ప్రాజెక్టుగా శంకుస్థాపన చేసిన తర్వాత గోదావరి నదికి ఆనకట్టకథంతో గోదావరి వరద నీరు జ్ఞానం సరర్వతి బాసర్ వరకు ఉన్న సంగెం,కుస్తా పూర్, శ్రీరాంపూర్, రత్నాపూర్, గాదె పల్లి,మగ్గిడి,జలాపురం, గ్రామాలన్ని గోదావరి నీటితో మునిగిపోవడం వల్ల పూర్వం శ్రీ సీతారాముల వారు ప్రతిష్టించిన ఇసుక లింగం తో పాటు ఆలయాన్ని పూర్వం అల్ల కొండను (నేటి బాల్కొండ ) పాలించిన కాకతీయ, గణపతి దేవుల కాలంలో పూర్తి హిందూ సంప్రదాయంగా ఆలయం తో పాటు ఆలయం ముందు 1000 దీపాల 100 ఫీట్ల ద్వాజ స్థంభం నిర్మిత మైంది. ఆలయం తో పాటు 100 ఫీట్ల ద్వాజ స్థంభశీ మొత్తం గోదారి వరద నీటిలో మునిగి పోయి ఉంటుంది, కానీ ఈ ఆలయం ప్రతి రెండు సంవ త్సరాలకు ఓసారి వేసవికాలంలో గోదా వరి నీరు ఎండిపోవడం వల్ల శ్రీ సీతారాముల వారి ప్రతిష్టించిన ఇసుక లింగం తో పాటు ఆలయము మరియు 100 ఫీట్ల ద్వాజ స్థంభం మట్టితో కూడుకొని ఉంటుంది,ఎగువ నున్న గాదపిల్లి గ్రామ అభివృద్ధి కమిటీ వాళ్లు ఆలయం చుట్టూ పేర్కొని పోయిన మట్టిని తొలగించి భక్తుల సౌకర్యార్థం దర్శనానికి సిద్ధం చేయడం తో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చి శ్రీ సీతారాముల వారి ప్రతిష్టించిన చెక్కు తెచ్చిదరకుండా ఉన్న ఇసుక లింగశీ తో పాటు 100 ఫీట్ల ద్వాజ స్థంభం 1000 దీపాల లతో చెక్కు చెదరకుండా ఉండటాన్ని భక్తులు ఆనందించి తమ మొక్కలను తీసుకుంటారు. ఇది ఇలా ఉండగా గోదారి నది నీటి ప్రభావం వాల్ల ముంపు గ్రామం అయిన శ్రీరాంపూర్ నేడు బాల్కొండ మండలం లో ముంపు గ్రామంగా ఏర్పడింది పూర్వం గోదావరి నీటి ప్రభావం వల్ల ఆ ఊరిలోని శ్రీ చిలుక చిన్నవ్వ విగ్రహాన్ని వేదమంత్రోత్సల మధ్య తీసుకువచ్చి నేటి శ్రీరాంపూర్ లోనే ప్రతిష్టించుకున్నారు."శ్రీరాం పురి రమ్య నగై:నవబి రావృతా.! తత్రేషా తు మహాదేవి చిలుకల చిన్నవ్వ ప్రతిష్ఠితా!! (చుట్టూ గోదావరి నీటితో చుట్ట బడి ఉన్న అందమైన శ్రీ రాంపూర్.అనే గ్రామంలో మహా శక్తి అయిన శ్రీ చిలుకల చిన్నవ్వ దేవత పూర్వ ములోనే ప్రతిష్టించ బడినది)ప్రతి ఆదివారం భక్తుల సందడి తో ఉండడం విశేషం,ప్రతి సంవత్సరశీ మౌని అమవాస్య రోజు జరిగిన జాతరలో ఆదిలా బాద్, నిజామాబాదు, నిర్మల్, నాందేడ్, హైదరాబాద్, సంగా రెడ్డి మరియు బాల్కొండ నియోజక వర్గంలోని వచ్చిన మహిళా మణులు అమ్మవారికి ఓడి బియాలు, పసుపు, కుంకు మలు సమ ర్పించుకుంన్నారు.ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం శ్రేరాంపూర్ లో కొలువై ఉ న్న శ్రీ చిలుకల చిన్నవ్వ హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ ఇ– నాగపూర్ జాతీయ రహదారి ఉంది.అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ (8 )కి.మీ. దూరంలో కలదు. పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్తి స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారి ఆలయం శ్రీరాంపూర్ కు 4 కిలోమీటర్ దూరంలో ఉంది. ఈ అమ్మవార్లను దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ....మరి.ఓం నమో శ్రీ చిలుకల చిన్నవ్వ దేవియై నమః. ఆ ఆదిశక్తీ అనుగ్రహంతో అందరికీ శుభం కలగాలని కోరుకుంటూ శుభోదయం శుబాకాంక్షలు.

# మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని ఋణాల చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ, జనవరి 19 (విజన్ ఆంధ్ర): మిర్యాలగూడ పట్టణంలోని మినీ రవీంద్ర భారతి నందు పట్టణ పేదరిక నిర్మూలణా సంస్థ మెప్మా వారి ఆధ్వర్యంలో పట్టణ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని ఋణాల చెక్కులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పట్టణంలోని స్వయం సహకారక సంఘం మహిళలకు ఇంతమందికి వడ్డీలేని రుణాలు అందించడం. మీ అందరి అన్నగా నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా ప్రభుత్వం, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 గ్యాస్ సప్సిడీ, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమాలు మహిళలను, ఆర్థికంగా సామాజికంగా బలపరిచి వారు ఒక సమాజానికి దిక్సూచి గా తీర్చిధిద్దడం జరుగుతుందని అన్నారు. అలాగే స్వయం సహకార సంఘాల మహిళల కోసం ఇందిరమ్మ పేరుతో ప్రభుత్వ భూమిలో ఒక భవనాన్ని నిర్మిస్తామని, అలాగే మన మిర్యాలగూడ బస్టాండ్ నీ అతి త్వరలో డిజిటల్ బస్టాండ్ గా తీర్చిదిద్దెందుకు మంత్రి వర్యులు పొన్న ప్రభాకర్ ద్వారా సన్నాహాలు చేస్తున్నామని సంబంధిత అధికారులకు కూడా వారు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఆ బస్టాండ్ ఎదురుగానే ప్రభుత్వ స్థలంలో ఒక మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి 54 ఫిర్యాదుల స్వీకరణ



గద్వాల జనవరి 19(విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు అందరు విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లతో కలిసి కలెక్టర్ బి.యం.సంతోష్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 54 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి జిల్లా అధికారులు తప్పనిసరిగ అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలొ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఐద్వా జెండా పండుగ



కారేపల్లి,జనవరి 19((విజన్ ఆంధ్ర):మహిళలకు స్వేఛ్ఛా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని ఐద్వా వైరా డివిజన్? అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. సోమవారం కారేపల్లి మండలం మాణిక్యారం, గాంధీనగర్?లో ఐద్వా జాతీయ మహాసభలు పురస్కరించుకోని జెండాను ఎగరవేశారు. ఈసందర్బంగా ఉమావతి మాట్లాడుతూ ఈనెల25 నుండి 28 తేదివరకు హైదారాబాద్?లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్థిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుదామన్నారు. ఈనెల 25న హైదరాబాద్?లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్? కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, కేసగాని నీలిమ, మేకల స్వరూప రాణి, బానోతు సరోజ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ పసుపు పంటకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్

## పసుపు బోర్డు తొలి వార్షికోత్సవ సభలో ఎం.పీ, కలెక్టర్ వెల్లడి

## సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలని పసుపు రైతులకు పిలుపు

## ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని హామీ

నిజామాబాద్, జనవరి 19 : (విజన్ ఆంధ్ర )జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆర్గానిక్ పసుపు పంటకు విస్తృత స్థాయిలో డిమాండ్ ఉన్నందున సేంద్రీయ విధానంలో పసుపు పంట సాగుపై దృష్టిని కేంద్రీకరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు. జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో తొలి వార్షికోత్సవ సభ, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పీ అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బోర్డు కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారిని ఎన్.భవానిశ్రీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా పసుపు బోర్డు ద్వారా ఏడాది కాలంగా రైతులకు అందించిన తోడ్పాటు, చేపట్టిన కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోర్డు చైర్మన్, కార్యదర్శులు వివరించారు. ఎం.పీ అరవింద్ మాట్లాడుతూ, పసుపు సాగులో నిజామాబాద్ జిల్లా ప్రత్యేకతను కలిగి ఉందని, మూడు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత రైతులు అలుపెరుగకుండా కొనసాగించిన పోరాటాలు, నిరవధిక కృషి ఫలితంగా జాతీయ పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏడాది క్రితం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిందని అన్నారు. బోర్డు ఏర్పాటైన ఫలితంగా ఇక్కడి పసుపు పంటకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఏర్పడుతోందని, విదేశాలకు నిజామాబాద్ ప్రాంత పసుపు పంటను పరిచయం చేయడంలో బోర్డు సఫలీకృతం అయ్యిందని అన్నారు. మునుముందు బోర్డు ద్వారా పసుపు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా చూస్తే పసుపు పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అన్నారు. అయితే రైతులు ఆర్గానిక్ పసుపు పంటను సాగు చేస్తే మరింత డిమాండ్ ఉంటుందని ఎం.పీ సూచించారు. ఎన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసినా, ఆర్గానిక్ పసుపు పంటను మంచి డిమాండ్ తో కూడిన ధర పొందవచ్చని, ఈ మేరకు ట్రేడర్లను రప్పించే బాధ్యతను బోర్డు స్వీకరిస్తుందని అన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పసుపు రైతుల సాధకబాధకాల గురించి తనకు స్పష్టమైన అవగాహన ఉందని, వారికి ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం తరఫున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. రైతులు పురాతన సంప్రదాయ పద్ధతులకు బదులుగా, అందుబాటులోకి వచ్చిన ఆధునిక, సాంకేతిక విధానాలలో నాణ్యమైన పసుపు పంటను సాగు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఆధునిక యంత్ర పరికరాలను, నాణ్యమైన వంగడాలను వినియోగించడంతో పాటు, సేంద్రీయ విధానంలో పంటను సాగు చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంటుందని హితవు పలికారు. పసుపు ఎగుమతులను అంతర్జాతీయ స్థాయిలో జరిగేలా పసుపు బోర్డు విశేషంగా కృషి చేస్తోందని, రైతులు కూడా మరింత నాణ్యమైన పసుపు పంటను పండిస్తే మంచి మద్దతు ధర పొందవచ్చని సూచించారు. కేవలం పంట సాగుకే పరిమితం కాకుండా, పసుపు ప్రాసెసింగ్ విధానాలలోనూ శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని, ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ దిశగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, పసుపు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఉద్యానవ శాఖ సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్ రావు, పసుపు బోర్డు అధికారులు, రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# ఖానాపూర్,కాలూర్,సారంగాపూర్ డివిజన్ ల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

నిజామాబాద్ జనవరి19: ( విజన్ ఆంధ్ర )నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని ఖానాపూర్,కాలూర్,సారంగాపూర్ డివిజన్ లో మొత్తం రూ. 5.69 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. రేకులపల్లి భూపతి రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఖానాపూర్ డివిజన్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులకు రూ.1 కోటి నిధులు,కాలూర్ లో మరో రూ.3.69 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

ఖానాపూర్,కాలూర్ లో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఖానాపూర్,కాలూర్ డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో పట్టించుకోని ఖానాపూర్,కాలూర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే ఖానాపూర్ కి రూ.442 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని గుర్తు చేశారు.కాలూర్ కి రూ.673.73 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని , రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.

సారంగాపూర్ గ్రామానికి మాత్రమే ఇప్పటి వరకు 387.06 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అద్దె బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత రేషన్ కార్డు సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా బోనస్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరుతున్నాయని, వివరించారు.

ఖానాపూర్, కాలూర్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, ఇప్పటి వరకు రూ.11.88 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టామని, తాజా శంకుస్థాపనలు జరుగుతున్నాయని, పేర్కొన్నారు. ఖానాపూర్, కాలూర్ ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు.

త్వరలో జరిగే నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని, ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కాలూర్ లో తన సొంత సిడిపి నిధులతో రూ.10 లక్షలతో మహిళా భవనం, చేపడతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని, గుజరాత్ మోడీ దేశాన్ని అమ్ముకుంటున్నాడని విమర్శించారు. ఎయిర్ పోర్టులు, రైల్వే స్టేషన్లు, రోడ్లు,టోల్ గేట్లను ఆదాని, అంబానికి బిజెపి వాళ్లు అమ్ముకుంటున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.

త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయని బిఆరఎవతీతీచస్ బిజెపి ఒకటై రాముడు అక్షింతలు తీసుకువచ్చి ఓట్లు అడుగుతారని, అన్నారు. బి ఆరఎవతీతీచస్ బిజెపిని నమ్మి ఓట్లు వేస్తే నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధి చెందదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడీల రాములు,గంగా నర్సయ్య,అగ్గు భోజన్న, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు రాజేందర్,ఎ ఎం సి డైరెక్టర్ లు రాజలింగం, భాగరెడ్డి,గంగారెడ్డి,నరేందర్,శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హనుమండ్లు, మునిపల్లి సాయిరెడ్డి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ సర్పంచ్, ఉప సర్పంచ్ ల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ



పెన్ పహాడ్, జనవరి 19 ( విజన్ ఆంధ్ర ) మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం టిఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఒగ్గు దేవయ్య అధ్యక్షతన చలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 22వ తారీఖున స్థానిక ఎన్నికలలో విజయం సాధించిన మాదిగ సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు మెంబర్ల కు ఘనంగా హైదరాబాదులోని రవీంద్ర భారతి లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మాదిగల ఏబిసిడి వర్గీకరణలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణ చేసి మాదిగల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి, పొట్లపాడు ఉపసర్పంచ్ గంగారపు సురేష్, నాగులపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ఇంద్రయ్య, మీసాల సోమయ్య, మచ్చ నాగరాజు, స్టాలిన్, రెడపంగా సంతు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

## పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ

పెన్ పహాడ్, జనవరి 19( విజన్ ఆంధ్ర) రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఎస్సై కాస్తాల గోపికృష్ణ అన్నా రు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల



ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వి. కళావతి, సునీత, భాగ్యలక్ష్మి, శ్రీలత, జానకి, మణెమ్మ, షాహిన్, పోలీస్ బృందం, రమేష్, వంశీ, రవీందర్ రెడ్డి, బోసు, రవి తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు ప్రమాదాల నివారణకు ముళ్ళ పొదలు తొలగింపు.

నిజాంసాగర్/ జనవరి 19( విజన్ ఆంధ్ర ): ఎల్లారెడ్డి నుంచి పిట్లం వైపు వెళ్లే ప్రధాన రహదారిలో వడ్డేపల్లి గ్రామ శివారులోని సైలాని బాబా దర్గా సమీపంలోని మూల మలుపుల వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు Arise-- Aliva కార్యక్రమంలో భాగంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎసఎవతీతీచ శివకుమార్ మాట్లాడుతూ, రహదారికి అడ్డుగా ఉన్న చెట్లు, పొదలను జేబీడీ సహాయంతో తొలగించినట్లు తెలిపారు. ప్రమాదాలకు కారణమవుతున్న అడ్డంకులను తొలగించడం ద్వారా ప్రయాణికుల భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని రహదారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపారు.

# మహిళల పట్ల ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక గౌరవం ఉంది

**- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..**

**- రేగొండలో రూ.3 కోట్ల 75 లక్షలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..**

రేగొండ జనవరి: 19 (విజన్ ఆంధ్ర): మహిళల పట్ల ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక గౌరవం ఉందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని క్రిష్ణాకాలనీలో రూ.3 కోట్ల వ్యయంతో ప్రొటెక్షన్ వాల్ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే జీఎస్సార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ... టీ-2 క్వార్టర్స్ మరియు క్రిష్ణాకాలనీలో అడవి జంతువుల బెడద ఉందని ప్రజల భద్రత దృష్ట్యా ప్రొటెక్షన్ వాల్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మహిళల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక గౌరవం ఉందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 48 గంటల్లోనే ఉచిత బస్సు సదుపాయం కల్పించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరలు అందజేశామని, పట్టణాల్లో మహిళలకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు సంక్రాంతి సారె అందజేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళలకు వడ్డీ రుణాలు అందజేస్తూ, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలోని కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, గత బీఆరఎవతీతీచస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూంల?ను ఊరించి ఎవ?రికీ ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గత పదేళ్లుగా రేషన్ కార్డు లేక నిరుపేదలు ఇబ్బందులు పడ్డారని తాము అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించామని,ఇంకా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దేశంలో ఈ ప్రభుత్వం ఇవ్వని విధంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ ఇంటికి 200 ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మున్సిపాలిటీలు, దేవాలయాలు అభివృద్ధి చేస్తుందని తెలిపారు. గత రెండేళ్లుగా ఆర్టీసీ బస్సు కొనలేదని మహిళా సంఘాలే 3200 బస్సులు ఆర్టీసీలో నడిపిస్తుందన్నారు. మీ ఎమ్మెల్యే గండ్ర సత్తన్న కోరిక మేరకు భూపాలపల్లి అభివృద్ధికి తనవంతు నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగాల పరంపర కొనసాగుతుందని, గ్రూప్ వన్, గ్రూప్ టూ ఉద్యోగాలు పొందిన అధికారులు ఈ వేదికపై ఉన్నారని గుర్తు చేశారు. మీ ఆశీర్వాదంతో ఏర్పడ్డ ప్రభుత్వాన్ని మున్సిపల్ ఎన్నికల్లో నిండు మనసుతో ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీలో మౌలిక సమస్యల పరిష్కారానికి కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నానన్నారు. అనంతరం రూ.కోటి విలువ చేసే బ్యాంకు రుణాల చెక్కును, రూ.19 లక్షల విలువ చేసే వడ్డీ లేని రుణాల చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం పట్టణ మహిళలకు చీరలను అందించారు రేగొండలో రూ.3 కోట్ల 75 లక్షలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ రేగొండ మండల కేంద్రంలోని జగ్గయ్యపేట రోడ్డులో రూ.3 కోట్ల 75 లక్షలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, ఆర్టీసీ ఈడీ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 97 డిపోలు ఉంటే 341 బస్ స్టేషన్లలో పదివేల బస్సులు, దాదాపు 40 వేల మంది ఉద్యోగులుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆర్టీసీ ద్వారా రోజుకు 65 లక్షల మంది ప్రజలను చేరవేస్తూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు ఆర్టీసీ నడిపిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా రైల్వే లైఫ్ లైన్ లో ఎలా ఉందో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలతో సహా అందరు కూడా ఒక లైఫ్ లైన్ గా ఆర్టిసి నడుస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం ప్రకారంగా ఆర్టీసీ బస్సు ప్రతి గ్రామానికి చేరాల్సిందే.. ప్రజలు దాన్ని గౌరవించి ఆర్టీసీ బస్సు ఎక్కితే సురక్షితంగా చేరుకుంటారన్నారు. ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో అమలు చేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. నియోజక వర్గానికి 3500 ఇండ్లు, 200యూనిట్లు ఉచిత విద్యుత్, అర్హులైన వారికి రేషన్ కార్డులు సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. ప్రజలందరికీ సౌకర్యంగా ఉండే విధంగా ఇంజనీరింగ్ ప్లాన్ చేసుకొని, గ్రామపంచాయతీ పర్మిషన్ తో రేగొండ బస్టాండ్ ను సుందరంగా నిర్మించాలన్నారు. అదేవిధంగా, మేడారం వెళ్లే వారికి రేగొండ సెంట్రల్ పాయింట్ కావడంతో వాహనాలు నిలిపేందుకు విడిది కోసం ఈ ప్రాంతంలో గ్రౌండ్ ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ సంబంధించిన అధికారులు మరియు నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య నాయకులు విజన్ రావు మోడెం ఉమేష్ గౌడ్ కోలేపాక సాంబయ్య మేకల బిక్షపతి కోయిల క్రాంతి ఏనుగు రవీందర్ రెడ్డి రెంటాల సదయ్య వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) జనవరి 19 :-40 సంవత్సరాల తర్వాత గురు శిష్య సంబంధం లో భాగంగా ప్రముక మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రిలో సోమ వారశీ రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికలో భాగంగ మల్లా రెడ్డి నారాయణ ఆసుపత్రి లో ఉప్పల్వాయి పాఠశాల పూర్వ విద్యార్థి అయిన డా,, అజ్మీరా ప్రకాష్, సీనియర్ కార్డియోలజీ అధిపతి, గ విధులు నిర్వహిస్తున్నారు. ఆనాటి రోజుల్లో తోటి పూర్వ విద్యార్థి పెద్ది చెక్రధర్ (మోర్తాడ్) తో పాటు రాజేందర్, గోలి అశోక్,రాజేందర్, అలాగే ఆర్మూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో చదివిన ఈ.ఆర్. ప్రకాష్, (కబడ్డీ క్రీడా కారుడైన ఈ.ఆర్. ప్రకాష్, ప్రస్తుతశీ హైదరాబాద్ లోని సుల్తాన్ బజార్ లొ కేంద్ర ప్రభుత్వ కార్యాలయం అయిన " సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ " విభాగంలో ఫీల్డ్ ఆఫీసర్ గ ఉద్యోగం చేస్తున్నారు. 1986 లొ సంక్షేమ గురుకులాల్లో కఠోర మైన విద్య తో పాటు క్రమ శిక్షణతో చదివిన విద్యార్థు ల్లో భాగంగా పూర్వ పాఠశాలలో ఆనాటి ఇబ్బందులు, పడిన కష్టాలు ఒకసారి అందరూ కలిసి ఆనాటి సంఘటనలను నెమరు వేసు కున్నారు.ఇది ఇలా ఉండగ 1984 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు నేతృ త్వంలో గురుకుల వ్యవస్థ ఏర్పా టు అయింది,1985 నుండి 1999 వరకు సంక్షేమ గురుకులా ల్లో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి పోయారు.1985 లో ఉమ్మడి నిజామా బాదు జిల్లా కామారెడ్డి తాలూకా లోని ఉప్పలవాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో ఉద్యోగ రీత్యా బి. ఆర్. నర్సింగ్ రావు, వ్యాయామ ఉపాధ్యాయు డిగా పనీ చేస్తున్నపుడు కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ క్రీడలు యువజన వ్యవహారాలు శాఖ ఆర్థిక సాయంతో, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ న్యూఢిల్లీ ఆధ్వ ర్యంలో న్యూఢిల్లీ సమీపంలోని నిజా ముద్దీన్ భారతీయం స్పోర్ట్స్ మైదానం లో 25-12-1990 నుండి 01-01-1991 వరకు దక్షిణ ఆసియా స్థాయిలో జరిగిన శిబిరములో ఆంధ్రప్రదేశ్ నుండి బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు నేతృత్వంలో డా,, ఏ. ప్రకాష్, జి.పోషన్న, ఏం. స్వామి,ఏ. అశోక్ పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆనాటి గురువులైన బ్రహ్మ రౌతు నర్సింగ రావు మాట్లాడు తూ 1985 నుండి 1999 వరకు విద్యను అభ్యసిం చిన పూర్వ విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాల్లో ఉద్యోగులుగా స్థిరపడి ఉన్నారని,1999 తర్వాత సమాజంలో సెల్ ఫోన్ వ్యవస్థ వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థ కుంటుపడిం దని దీనికి పూర్తి బాధ్యులు విద్యార్థులు కాగా తల్లి దండ్రులు కూడా బాధ్యులేనని నరసింగ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు, 2000 -2001 నుండి విద్యా వ్యవస్థలొ మార్పు ల వల్ల పాఠశాల విద్యా వ్యవస్థ మరి దారుణంగా ఉందని అలాగే గురుకులాల్లో 2015-16 విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయుల నియమకాలు చేపట్టిన అనంతరం పూర్వపు గురుకులాల విద్య భోధన నాణ్యత కనపడ కుండా పోయిందని ఇందుకు పూర్తి కారణం నూతన గ నియమకాా మైన ఉపాధ్యాయులే నని నర్సింగ్ రావు విచారం వ్యక్తం చేసారు. 1985-86 ఆనాటి విద్యార్థులు విష పూరిత మైన పాముల మధ్య కఠోర విద్యా భోధన ఉండేదని, నేటి ఉపాధ్యాయులు " ఆయారామ్ - గయా రామ్ " లా వ్యవహా రిస్తున్నారని నర్సింగ్ రావు ఆవేదన తో పూర్వ విద్యార్థులతో మాట - మంచి మనోభావాల మధ్య వ్యక్తం చేస్తూ "విద్య లేని వాడు వింత పశువే" అని నర్సింగ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో నర్సింగ్ రావు కుటుంబ సభ్యుల మధ్యన ఒకరని ఒకరు పలకరించు కోవడం విశేషం.

## పి.డి.ఎస్.యూ.రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి...



-బోధన్‌లో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన నాయకులు..

బోధన్, జనవరి19 (విజన్ ఆంధ్ర) : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఈ నెల 23,24,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహాసభలను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యూ.నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం మహాసభ పోస్టర్లను బోధన్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కర్క గణేష్, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విప్లవ విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి స్థాపించిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలలో, విద్యాలయాలలో మొదలైన ఉద్యమం నేటి వరకు క్రియాశీలకంగా హక్కుల కోసం పోరాడి 23వ మహాసభ జరుపుకుంటున్నామన్నారు. సమసమాజం కోసం, శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలన్నారు. విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు,ప్రగతిశీల భావాలు కలిగిన ప్రతి ఒక్కరు ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. 23న ఖమ్మం జిల్లా నడిబోడ్డున భారీ విద్యార్థి ప్రదర్శన ఉంటుందని 24, 25 తేదీలలో విద్యార్థులకు క్లాసులు ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, కోశాధికారి అయాన్, నాయకులు సృజన, అంజలి, శ్రావణి, రాజేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు ఏ పార్టీలో ఉన్నావో నీకే తెలియదు..

## -- బీ ఫామ్ ఇవ్వడానికి ఎమ్మెల్యే ఎవరు..

**-- ప్రజా పాలన.. సంక్షేమ పథకాలకు. మద్దతు ఇస్తే స్వాగతిస్తాం..**

**-- పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు..**

**-- పదేళ్లు కష్టపడ్డ..పార్టీ జెండా మోసిన వారికి టిక్కెట్లు..**
**-- యావర్ రోడ్డు విస్తరణ జాప్యానికి ఎమ్మెల్యే యే కారణం..**

**-- నైతిక విలువలు.రాజ్యంగ నిబంధనలు గురించి ఎమ్మెల్యే మాట్లాడటం విడ్డూరం..**

**-- జగిత్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ కంచుకోటం..50 స్థానాల్లో గెలుస్తాం..**

జగిత్యాల జనవరి 19 (విజన్ ఆంధ్ర) పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ లో కాంగ్రెసు పార్టీ అభిమానులు, మిత్రుల కలయిక సమావేశం అనంతరం విలేకరుల సమావేశం లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యంగా. నిబంధనలు.. నైతిక విలువల గురించి ఏ పార్టీలో ఉన్న డో తెలియని వ్యక్తి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. అని ఎద్దేవ చేశాడు అభివృద్ధి కోసం పెద్దలను కలవడం ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు మరియు ప్రభుత్వం కార్యక్రమాలు. మద్దతు ఇవ్వడంపై స్వాగతిస్తున్నం.మంచి పనులు చేసినప్పుడు ప్రతి పక్షాలు స్వాగతించడం పరిపాటి, సి ఎం రేవంత్ రెడ్డి గత సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ... ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్, 500 లకే సిలిండర్ పథకాలను, సన్న బియ్యం వంటి పథకాలు అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి, మంజూరుకు కృషి చేస్తుండడం బాధ్యత.రెండు ఏర్పోర్టు ఏర్పాటు చేయాలనీ కేంద్ర మంత్రిని కలిశారు.2014 లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను జగిత్యాల ఎమ్మెల్యేగా నేను బోర్నపల్లి వంతెన కోసం కేసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరు చేసారు.అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలవడం..ప్రభుత్వంతో కలిసి పని చేయటాన్ని ఎవరు విబేధించటం లేదు..కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో నీ జోక్యం ఏమిటి అని ఎమ్మెల్యేను నిలదీశారు ఉమ్మడి కరీంనగర్ లో 14 పంచాయతీ సమితి అధ్యక్షుల్లో 13 మంది కాంగ్రెసులో కలిస్తే, నేను మాత్రమే కలవలేదు. జగిత్యాల శాసన సభ్యుడిగా జగిత్యాల ప్రాంత అభివృద్ధి కి జగిత్యాలలో బస్ డిపో ఏర్పాటుచేసిన, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక భావజాలంతో టీడీపీ ఏర్పాటు చేశారు చంద్ర బాబు నాయుడు అల్లుడు అయి ఉండి కూడా తెలుగుదేశం పార్టీనీ విభేదించారు. టీడీపీ లో చేరి, ఆధిపత్యం చెలాయించారు. దీంతో మంత్రి వర్గ పదవికి నేను రాజీనామ చేసి నా రాజీనామా పత్రం గవర్నర్ కు పంపించిన.రికార్డుల్లో ఉంది పరిశీలించుకో.. పార్టీ ఫిరాయింపుల చట్టం 1985 లో రాజ్యంగంలో పొందు పర్చారు.ఇందిరా గాంధీ దేశ సమగ్రత కోసం చివరి రక్తం బొట్టు వరకు పోరాడుతా అని ప్రాణాలు కోల్పోయారు.దేశ స్వాతంత్ర్యం అనంతరం ప్రాణాలు త్యాగం చేశారు.టీడీపీ శాసన సభ రద్దు చేసిన తర్వాత.కాంగ్రెస్ పార్టీలో చేరాను.1984 లో పార్లమెంట్ ఎన్నికలు జరుగగా,, చొక్కా రావు ఆద్వర్యంలో 1984 డిసెంబర్ లో కాంగ్రెసు లో చేరాను.వాస్తవాలు తెలుసుకోవాలి. పార్టీ ఫిరాయింపులు కాంగ్రెస్ నుండి ఎంపికఅయి, టీ ఆర్ ఎస్ లో ఎమ్మెలేలు వ్యతిరేకముగా చేరడం తో 2014 లో కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడిగా అందరం వ్యతిరేకించినం.నా నాయకత్వంలో అసెంబ్లీ లో నిరసన వ్యక్తం చేసి, గవర్నర్ కు వినతి పత్రం సమర్పించినం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలల్లో 30 కోట్లు నిధులు తీసుకువచ్చిన 10 కోట్లు ఉపాధి హామీ నిధులు.. 10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు, 10 కోట్లు ఆదర్శ పాఠశాల నిధులు తీసుకువచ్చిన ఎమ్మెల్యే మా హక్కులకు అడ్డం పడుతున్నారు.మా హక్కులు కోసం మాట్లాడుతున్నాం.అందరిని ఒప్పించి మెప్పించి, యావర్ రోడ్డు 40 ఫిట్ల రోడ్డు ను 60 ఫీట్లు విస్తరించిన.కూకట్పల్లి తర్వాత కేవలం జగిత్యాలలో మాత్రమే జే ఎన్ టి యూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసినం.వ్యవసాయ కళాశాల, 25 ఎకరాల్లో మామిడి మార్కెట్, నాక్ శిక్షణ కేంద్రం, ఐటీఐ కలశాల ఏర్పాటు చేసిన.ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా 200 ఎకరాల భూమి సేకరించి 4000 మంది నిరుపేదలకు ఇళ్ల మంజూరు చేసినం.4000 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఉంటే.. కాంగ్రెస్ కు పేరు వస్తుందని డబుల్ బెడ్రూం తెర పైకి తీసుకువచ్చారు.నూకపల్లి డబుల్ బెడ్రూం లో అన్ని విభాగాల అధికారుల తో సమావేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కోసం ప్రభుత్వానికి నివేదించిన.. మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించింది.ఎమ్మెల్యే డబుల్ బెడ్రూం ఇళ్ల లో మౌలిక వసతులూ కల్పించకుండా ఎన్నికల ముందు లబ్ధి కోసం డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసినారు. ఎవరి గౌరీ శంకర్ ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ కంపెనీ..నూకపల్లి డబుల్ బెడ్రూం పనులు జగిత్యాల పట్టణంలో పనులు అన్ని ఒక్కరికే సింగిల్ టెండర్ తో జగిత్యాల పట్టణానికి టీ యు ఎఫ్ ఐ డి సి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు ఎందుకు చేయలేదో ఎమ్మెల్యే కే తెలియాలి...15 కోట్లకు సింగిల్ టెండర్ 3 శాతం అధికం..అగ్రిమెంట్ లేకుండా పనులు.ఇదేనా మీ అభివృద్ధా పనుల్లో పారదర్శకత పాటించడం ఎమ్మెల్యేగా నీ బాధ్యత కాదా అని నిలదీశారు.మరి ఉన్న మాట అంటే ఎమ్మెల్యేకు ఉలుకెందుకు. పదేళ్ల లో మీ దౌర్జన్యాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అష్ట కష్టాలు పడ్డారు.పదేళ్ల నుండి ఎవరు కాంగ్రెస్ పార్టీ జెండా మోశారు వారికి గుర్తింపు ఇవ్వాలని మా విజ్ఞప్తి..టికెట్ల గురించి మా అధిష్టానం చూసుకుంటది.అమా పార్టీ గురించి..టికెట్ల గురించి మాట్లాడటానికి నువ్వు ఎవరు రేవంత్ రెడ్డి ప్రజా పాలన పై ప్రజల్లో సానుకూలత ఉంది.జగిత్యాలలో 50 స్థానాలు గెలుస్తాం పదేళ్లు కష్టపడ్డ వారు అనుభవించాల అవకాశ వాదుల అనుభవించాలా గెలుపోటములు సహజం నీది ఏ పార్టీ.. మా పార్టీ గురించి మాట్లాడటానికి నువ్వెవరు.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అందరికీ ఆదర్శం.. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ మల్లికార్జున ఖర్గే..రాహుల్ ధీ.నినాదాలు. అంబేద్కర్ నిలువెత్తు చిత్రం ఎదుట నిబంధనలు తుంగలో తొక్కి అంబేద్కర్ ను అవమానించావు.కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికారున ఖర్గే, మహేష్ గౌడ్, రాహుల్ గాంధీ..కాంగ్రెస్ నాయకుల ఫోటో పెట్టడం ఇదేనా నీ నైతిక విలువా రాజ్యంగా నిబంధనలు..చొక్కా రావుకు జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా పని చేసిన టీ ఆర్ ఎస్ లో ఏనాడైనా జెండా పట్టినవా నీకు పార్టీ టిక్కెట్ ఎలా వచ్చింది...2014 లో ఉత్తర తెలంగాణ లోని మూడు జిల్లా లో ఏకైక ప్రతినిధిగా ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ సిద్ధంతాం కోసం కట్టుబడి ఉన్నా. నైతిక విలువాలతో ప్రజా సేవ చేసిన.శ్రీరాముడు ధర్మ రక్షణ కోసం రావణాసురుడి తలలు నరికిండు..అని పోల్చుతూ.ఆధునిక యుగంలో శ్రీరాముడు వంటి వారు అంబేద్కర్ ఆలోచన విధానానికి విరుద్ధంగా వ్యవహరించే వారిని సహించేది లేదన్న.కార్యకర్తల హక్కులను కాపాడటం నిలబడటం నా బాధ్యత.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో.ఆశావహుల్లో గందరగోళం సృష్టించడానికి టికెట్ కోసం ఏదో ధరకాస్తు నింపాలని పంపిణీ చేస్తున్నాడు..ఇవేమీ మా పార్టీ నాయకుల దృష్టి లోన్లేదు..ఈ అంశాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాను..జగిత్యాల ప్రజలు గమనిస్తున్నారు నాలుగు దశాబ్దాలుగా ఎవరు కాంగ్రెస్ పార్టీ అని.ఉమ్మడి రాష్ట్రంలో జాగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన జగిత్యాల మున్సిపాలిటీ 2019 మినహా కాంగ్రెస్ పార్టీ కంచుకోట యావర్ రోడ్డు విస్తరణకు ఎవరు అడ్డుపడుతున్నారు..యావర్ రోడ్డు విస్తరించాలని కలెక్టర్ కు నేను లేఖ రాస్తే ఎమ్మెల్యే అడ్డుపడడంతో విస్తారన జాప్యం కావడానికి కారణం ఎమ్మెల్యే యావర్ రోడ్డు విస్తరించాలని 2017 లో టౌన్ ప్లాన్ విభాగం ప్రజా భిప్రాయం సేకరించి నివేదించిన ట్టించుకోలేదు..ఎమ్మెల్యేగా టిడిఆర్ తెర పైకి తీసుకు వచి ఐదేళ్లు గడిపింది ఎవరు మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి పెట్రోల్ పంపు ఆక్రమణలు తొలగించకుండా బాధ్యతలు విస్మరించారు.అనుమతులకు భిన్నంగా నిర్మించినవి తొలగించాలని నేను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అక్రమ అనుమతులు తొలగించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ పై ఉందా లేదా ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డు వరకు ప్రాధాన్యత ఉంది..నిజామాబాద్ రోడ్డుకు సమాంతరంగా ఉపయోగపడుతుంది.ఎల్ ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు వేయాలని కలెక్టర్ కు నివేదించగా..స్వయంగా పరిశీలించారు.మున్సిపల్ అధికారులు ముందుగా 60 ఫీట్లు మార్కింగ్ చేయాలి.అభివృద్ధి చేయడం గెలిచిన ఎమ్మెల్యేగా మీ బాధ్యత సి ఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన.. సంక్షేమ పథకాలకు ఎమ్మెల్యే మద్దతు ఇస్తే స్వాగతిస్తాం.మా పార్టీ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు..అని జీవన్ రెడ్డి హెచ్చరించారు.జగిత్యాల పట్టణంలోని సమీకృత వ్యవసాయ మార్కెట్ పత్రిక మిత్రుల తో సందర్శించారు ఎఇది సమీకృత మార్కెటా లేదా గోదామ అని ప్రశ్నించారు.2 సంవత్సరాల 3నెలలు గడిచిన ఇంకా ఇప్పటికీ ఇది వినియోగంలో లేదు దీనిని గోదాంగా మార్చుకున్నారు.అభివృద్ధి అంటే ఇదే అని అన్నారు దయచేసి మీరే న్యాయ నిర్ణేతలు అభివృద్ధి అంటే ఇదేనా అని అన్నారు... కార్యక్రమంలో బండ శంకర్, కొత్త మోహన్,కల్లేపల్లి దుర్గయ్య, బింగీ రవి, తోపారపు లావణ్య రజనీకాంత్ , తోపారపు రాజేందర్ , పులి రాము, పల్లికొండ రాజు, చిరంజీవి , షకీల్ , బండారి విజయ్ , బండపల్లి మధు , తిరుపతి ,జుంబర్తి రవి , వజ్రమ్మ , గుమ్ముల రాజేష్ , శివ , గంగాధర్ , జనార్దన్ , రాజేశం , శ్రీహరి , లావణ్యసింగరావు, జున్ను రాజేందర్, మున్నా, కమాలొద్దీన్, గుగ్గిళ్ళ హరీష్, గుంటీ జగదీశ్వర్, , మోగిలి, బారీక్, బడుగు రాజేందర్, ధర రమేష్ బాబు,జిల్లా గంగాధర్,నక్క జీవన్, రియాజ్, హరి, బొల్లి శేఖర్ పాల్గొన్నారు.

---

## మోడల్ స్కూల్ లో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం

**ప్రిన్సిపాల్: జి ప్రమీల**



మర్పల్లి జనవరి 19 (విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో పూర్తి స్థాయిలో, 7,8,9,10వ తరగతులలో మిగిలి ఉన్న ఖాళీల సీట్ల భర్తీ గురించి దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి. ప్రమీల సోమవారం ఒ ప్రకటనలో తెలిపారు. జనవరి 28వ తేదీ నుండి ఫిబ్రవరి 28 తేదీ వరకు https://tgms.telangana.gov.in అనే వెబ్సైటులో onlineలో దరఖాస్తు చేసుకోవాలన్నారు, దరఖాస్తు చేసుకున్న ఫారాలను పాఠశాలలో అందజేయాలని సూచించారు.మరిన్ని వివరాలకు కొరకు పాఠశాలలో లేదా కంప్యూటరు ఆపరేటర్ గోపాల్ 6304927998 సంప్రదించి మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.

---

## గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర గోడ ప్రతులను ఆవిష్కరించిన మంత్రి



మందమర్రి,జనవరి 19(విజన్ ఆంధ్ర): మందమర్రి మండలం బొక్కల గుట్ట ప్రాంతంలో జరిగే గాంధారి మైసమ్మ జాతర గోడ ప్రతులను సోమవారం కార్మిక శాఖ మంత్రి వివేక్, కలెక్టర్ కుమార్ దీపక్ లు ఆవిష్కరించారు.మాఘ శుద్ధ పౌర్ణమి వేళల్లో జనవరి 30,31 ఫిబ్రవరి 01 వ తేదీలలో గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ రొడ్డ రమేష్ , ఆదివాసీ నాయకపోడ్ సేవాసంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్ , రాష్ట్ర నాయకులు కొమ్ముల బాపు, తట్రా భీంరావు, జిల్లా నాయకులు బద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ బల్దియాపై గులాబీ జండా...

భారత రాష్ట్ర సమితి హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి.. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి..

బోధన్, జనవరి 19(విజన్ ఆంధ్ర) : రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బోధన్ బల్దియాపై ఎగిరేది గులాబీ జండానేనని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో బోధన్ పురపాలక సంఘ ఎన్నికల సన్నాహాక సమావేశం భారత రాష్ట్ర సమితి నాయకులు, మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తో కలిసి వేముల ప్రశాంత్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. బోధన్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చాలా పటిష్ఠంగా ఉందన్నారు. గత కేసీఆర్ పాలనలో షకీల్ అమేర్ ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్లిందన్నారు. బోధన్ మున్సిపాలిటీకి 100 కోట్లు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. భారత రాష్ట్ర సమితిహయాంలో 60 కోట్లతో అభివృద్ధి చేపడితే మిగతా 40 కోట్లు ఈ రెండేళ్లలో వినియోగించిన దాఖలాలు లేవని కాంగ్రెస్ నాయకులను విమర్శించారు. మంజీరా శివారులో ఇసుక మాఫియా రెచ్చిపోతుందని ఆరోపించారు. 6 గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. వాటాల విషయంలో మంత్రులు ఒకరినొకరు తిట్టుకుంటున్నారని అన్నారు. రెండేళ్లలో తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ జండాను ముట్టుకుంటావా అని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఓటు కోసం ఇంటికి వస్తే మీకు ఎందుకు ఓటు వేయాలని నిలదీయాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు 2500 ఇస్తానని ఇచ్చారా అని అడిగారు. ఇప్పటిదాకా చూస్తే ప్రతి మహిళకు 60వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ బాకీ ఉందని అన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు భాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసి ప్రజలను చైతన్యపరచాలని అన్నారు. భారత రాష్ట్ర సమితి గెలుపు కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ముషీర్ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్, నాయకులు శ్రీనివాస్ లు భారత రాష్ట్ర సమితి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, భారత రాష్ట్ర సమితి నాయకులు అయేషా ఫాతిమా, డీసీసీబీ మాజీ డైరెక్టర్ గంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం బల్మూర్ నూతన కమిటీ ఎన్నిక...

అచ్చంపేట జనవరి 19 ( విజన్ ఆంధ్ర ):నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండల కేంద్రంలోని ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం బల్మూర్ గ్రామ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా సూదపాక రామస్వామి ఉపాధ్యక్షులు ఎస్ డి చాంద్ పాషా ప్రధాన కార్యదర్శి పాతుకుల గణేష్ కుమార్ కోశాధికారి సూదపాక బక్కయ్య సాంస్కృతిక కార్యదర్శి సుదపాక రాము కార్యవర్గ సభ్యులు ప్రేమ్ కుమార్ గోకుల్ చందు బాలస్వామి సురేష్ శ్రీను విజయ్ యాదగిరి గౌరవ సలహాదారులుగా తమటం సత్యనారాయణ గంధం శ్రీశైలం తాండ్ర తిరుపతయ్య కాకం ఆంజనేయులు గౌరమోని నిరంజన్ మద్దెల కృష్ణయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగా శ్రావణి ఆధ్వర్యంలో భారీ చేరికలు



జగిత్యాల జనవరి 19 (విజన్ ఆంధ్ర )పద్మశాలి సంఘం కోశాధికారి కొక్కుల ప్రభాకర్-అరుణ మోదీ అమలు చేస్తున్నా అభివృద్ధి సంక్షేమం పథకాలకు ఆకర్షితులై ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జఠి.బోగ శ్రావణి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోగ రాజు కుమార్, కశేటి తిరుపతి, సాయి వరుణ్, చెన్న శ్రీనివాస్, చెన్న రఘు, కస్తూరి రాజన్న, గలిపెల్లి రవి,కుడిక్యాల గణేష్, కుడిక్యాల రుచిత, హర్షిని, రవికుమార్, వంశీ,శ్రీధర్, రఘు,సంజీవ్ కుమార్, మల్లికార్జున్, శ్రీరామ్,సూర్య తేజ్, శివరాం, ముకేశ్, రాకేష్, శ్రీకాంత్, శ్రీకర్, చంద్రశేఖర్, మనిదీప్, మధు, సాయికుమార్, వంశీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం, జీడిమెట్ల సర్కిళ్లలో ప్రజావాణి సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం

-- డిప్యూటీ కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహులు

కుత్బుల్లాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర) కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని గాజులరామారం సర్కిల్--57 జీడిమెట్ల సర్కిల్--55లలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గాజులరామారం సర్కిల్--57లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి 2, ఎంటమాలజీ విభాగానికి 1, టౌన్ ప్లానింగ్ విభాగానికి 2, శానిటేషన్ విభాగానికి 1 దరఖాస్తులు ఉన్నాయి. ప్రజలు రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, దోమల నివారణ తదితర సమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం లభిస్తోందని అన్నారు. ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా వేగంగా పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా జీడిమెట్ల సర్కిల్--55లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 4 దరఖాస్తులు నమోదు అయ్యాయి. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి 1, రెవెన్యూ విభాగానికి 1, టౌన్ ప్లానింగ్ విభాగానికి 1, యూసీడీ విభాగానికి 1 దరఖాస్తులు



ఉన్నాయి. నివాస సమస్యలు, నిర్మాణ అనుమతులు, మౌలిక వసతులపై ప్రజలు తమ అభ్యర్థనలు సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నరసింహులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పెండింగ్?లో ఉండకుండా నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించడమే ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత విభాగాలకు పంపించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ సమస్యలను పరిష్కరించే ప్రభావవంతమైన వేదికగా ప్రజావాణి కార్యక్రమం నిలుస్తోందని వారు పేర్కొన్నారు.

# ఎన్ సి డి స్క్రీనింగ్ నందు టార్గెట్ పాపులేషన్ ని పూర్తి చేయాలి

-జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్

గద్వాల జనవరి 19(విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కొండేరు సబ్ సెంటర్ హెల్త్ వెల్నెస్ ఏరియా ఎర్రవల్లి టెన్త్ బెటాలియన్ నందు ఏఎనచవతీచం ఎన్ సి డి స్క్రీనింగ్, ఆధార్ తో స్క్రీనింగ్ అనంతరం ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ లింక్ ఎన్ని పూర్తి చేశారో జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్ సోమవారం పర్యవేక్షణ చేశారు.మార్చి నెలలో పూర్తి అవుతున్న కారణంగా త్వరగా స్క్రీనింగ్ నిర్వహించి గవర్నమెంట్, ప్రవేట్ లో మందులు వాడే వారినందరిని కూడా స్క్రీనింగ్ నిర్వహించి ఎన్సిడి పోర్టల్ నందు లింక్ చేయాలని ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం. పరిమళకు తెలిపారు. అనంతరం రికార్డును తనిఖీ చేశారు. ఆశా కార్యకర్త వీహెచవతీతీచర్ రికార్డ్ ఆధారంగా ప్రతి



ఇంటిలో ఉన్న 30 సంవత్సరముల పైబడిన వారందరికీ ఆశా కార్యకర్త సహాయంత ఎన్ సి డి పోర్టల్ నందు నమోదు చేసి టార్గెట్ ను పూర్తిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎనచవతీచం పరిమళ, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

# ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణకై దరఖాస్తుల ఆహ్వానం



## జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జనవరి 19(విజన్ ఆంధ్ర):మహబూబ్నగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ లో స్టేట్ సర్వీసెస్, బ్యాంకింగ్, ఎసచవతీతీచస సి, ఆర్ ఆర్ బి ఉద్యోగాలలో ప్రతిభ చాటేందుకు ఇచ్చే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు శిక్షణ కు అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. శిక్షణకు సంబంధించిన గోడపత్రికలను సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణకు జోగులాంబ గద్వాల జిల్లా లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థులు ఈ జనవరి 30వ తేదీలోగా్ ఒర్బుఎఎఅతీఎశ్రీవ.ఎశీ.ఱఅ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షలో ప్రతిభ చాటి ఎంపికైన వారికి 5 నెలల పాటు ఉచిత హాస్టల్ వసతి, భోజన వసతి, స్టడీ మెటీరియల్ తో పాటు ఉచిత శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు 8977340006 నంబర్ లో సంప్రదించగలరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సుషిత, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో ముళ్లకంచెల తొలగింపు

## ప్రజా సమస్యలపై స్పందిస్తున్న బీజేపీ వార్డ్ అభ్యర్థి వాబనగిరి ప్రమీల మాదన్న



అలంపూర్ జనవరి 19(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా బీజేపీ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో, ప్రజలకు ఇబ్బందిగా మారిన ముళ్లకంచెలను శుభ్రం చేసి తొలగించే కార్యక్రమాన్ని బీజేపీ వార్డ్ అభ్యర్థి వాబనగిరి ప్రమీల మాదన్న స్వయంగా ముందుండి నిర్వహించారు. 17వ వార్డులోని కాలనీలు, రహదారుల వెంట పెరిగిన ముళ్లకంచెల కారణంగా పాదచారులు, మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అభ్యర్థి దృష్టికి తీసుకురావడంతో, ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలుచేపట్టారు. ఈ సందర్భంగా వాబనగిరి ప్రమీల మాదన్న మాట్లాడుతూ ప్రజల సమస్యలే నా ప్రాధాన్యం. ఎన్నికల సమయంలోనే కాదు, ఎప్పుడూ ప్రజల పక్కన నిలబడి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడమే నా లక్ష్యం అని అన్నారు. 17వ వార్డును శుభ్రతతో పాటు అభివృద్ధి దిశగా నడిపిస్తాం అని తెలిపారు. సమస్యలపై నేరుగా స్పందిస్తూ, చేతలతో పని చేసే నాయకత్వమే భారతీయ జనతా పార్టీ ప్రత్యేకత అని వారు అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధియే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ అయిజ మున్సిపాలిటీలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, మాధవాచారి, తెలుగు కృష్ణ, తిమ్మప్ప, గోపి,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుక్కల దాడితో గొర్రెల మంద నాశనం

### 32 గొర్రెలు మృతి కాపరికి తీరని దుఃఖం, మరో 6 గొర్రెలకు తీవ్ర గాయాలు



విజన్ ఆంధ్ర, జనవరి 19 -- ములుగు: సిద్దిపేట జిల్లా ములుగు మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వీధి కుక్కల దాడిలో 32 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో 6 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో జరిగింది. గ్రామానికి చెందిన దేవి రవి ఆదివారం సాయంత్రం తన గొర్రెల మందను ఇంటి సమీపంలోని కొట్టంలో ఉంచాడు. అర్ధరాత్రి తరువాత గుంపుగా వచ్చిన వీధి కుక్కలు గొర్రెల మందపై విరుచుకుపడ్డాయి. ఈ దాడిలో 32 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 6 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. తెల్లవారుజామున కొట్టం వద్దకు వచ్చిన రవి, రక్తపు మడుగులో పడి ఉన్న గొర్రెలను చూసి కన్నీరుమున్నీరయ్యాడు. గాయపడిన గొర్రెలు కూడా బతికే పరిస్థితిలో లేవని వాపోయాడు. ఈ ఘటనలో తనకు సుమారు రూ. 2.50 లక్షల వరకు నష్టం జరిగిందని తెలిపాడు. గొర్రెల పెంపకమే జీవనాధారంగా ఉన్న తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రవి విజ్ఞప్తి చేస్తున్నాడు. వీధి కుక్కల బెడద నివారణకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిశీలన



సారంగాపూర్, జనవరి 19 (విజన్ ఆంధ్ర): మండలంలోని స్వర్ణ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక/ఉన్నత పాఠశాలలు సోమవారం మార్కెట్ చేర్మెన్ అబ్దుల్ ఆది, గ్రామ సర్పంచ్ మల్లేష్ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని చక్కగా అందిస్తున్నందుకు మధ్యాహ్న భోజన సిబ్బందిని అభినందించి ప్రతిరోజు అదే విధంగా నాణ్యమైన పౌష్టికారమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఉపాధ్యాయులు భూమన్న, నవీన్ కుమార్, ఉప సర్పంచ్ సోయేల్, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, డోలు ప్రవీణ్ ఉన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో అర్హులైన 150 ఇందిరమ్మ ఇండ్లు



మందమర్రి,జనవరి 19(విజన్ ఆంధ్ర): క్యాతనపల్లి మున్సిపాలిటీ లో అర్హులైన పేదలకు 150 ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, 1600 ల కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని లిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేలా మహిళ స్వయం సహాయ సంఘాల మహిళల అభివృద్ధి కోసం వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్ లకు కల్పిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే గా గెలుపొందకా మున్సిపాలిటిలో 35 కోట్లతో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని గుర్తుచేశారు. గత బిఆరచవతీతీచస్ 10 ఏండ్ల పాలనలో గ్రామాలు పట్టణాల్లో ఏమి అభివృద్ధి చేయలేదని, కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు లు చేపట్టారని మండిపడ్డారు. అనంతరం మహిళా సంఘాల మహిళలకు 1.71కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా రమావత్ నిమా నాయక్



పాలకవీడు జనవరి 19 (విజన్ ఆంధ్ర): పాలకవీడు మండల సర్పంచ్ ల ఫోరం ఎన్నికను సోమవారం జానపహాడ్ దర్గా వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ నరసింహా రావు,మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసిలు మాలోత్ మోతీలాల్ నాయక్ పిడమర్తి రాజు, మాజీ ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు : రమావత్ నీమా నాయక్, ప్రధాన కార్యదర్శి: గుత్తికొండ భూపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు: మునగాల వరలక్ష్మి, సహాయ కార్యదర్శి: పెరుమల్ల సురేష్, కోశాధికారి: యాతం శ్రీనివాస్, లను హాజరైన 21 గ్రామాల సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బుజ్జి మోతీలాల్ నాయక్,భూక్యా చరణ్ సింగ్, కవిత కిరణ్, సుశీల ఏసు, లక్ష్మీ సైధా, పల్లి సుజాత, గణపతి రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స కోసం 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత..



మల్హర్, జనవరి 19 విజన్ ఆంధ్ర: మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రమేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 2 లక్షల 50 వేల రూపాయల ఎలచవతీతీచసిని మంజూరు చేయించారు. మంత్రి ఆసుపత్రి సహయకులు సోమవారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి మంజూరైన ఎలచవతీతీచసిని అందజేశారు. వైద్య ఖర్చుల కోసం ఎలచవతీతీచసి మంజూరు చేయించి కష్ట కాలంలో అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# భీమదేవరపల్లి మండల వడ్డెర సంఘ అధ్యక్షుడు ఏకగ్రీవ ఎన్నిక



భీమదేవరపల్లి జనవరి 18(విజన్ ఆంధ్ర):ముల్కనూర్ వడ్డెర సంఘం ఎన్నికల్లో భాగంగా ముల్కనూర్ గ్రామ అధ్యక్షుడిగా గోల్లేనా అశోక్, ఉపాధ్యక్షులుగా అల్లెపు వెంకటేష్ మరియు ప్రధాన కార్యదర్శి గా అల్లెపు అశోక్‌ను నియమించినట్టు తెలిపిన కులసంఘ నాయకులు. కోశాఖధికారులుగా గోల్లేనా మహేష్ మరియు రాకేష్ లను నియమించినట్టు తెలియజేసారు.

# శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవముల పారంభోత్సవం



అలంపూర్ జనవరి 19(విజన్ ఆంధ్ర): శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవముల పారంభోత్సవ కార్యక్రమములో భాగంగా సోమవారం శ్రీ స్వామి వారి ఆనతి స్వీకరణ, మహా గణపతి పూజ, ఋత్విక్ వరుణము, మహా కలశ స్థాపన మొదలైన కార్యక్రమములు నిర్వహించబడినవి. సాయంత్రం ధ్వజా రోహణము కార్యక్రమము నిర్వహించబడునుని అలయాల కార్యనిర్వహణాధికారి దీప్తి తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జనవరి 19(విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల టౌన్ సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా 147 మందికి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించడం జరిగింది.తరవాత జరిగే మున్సిపల్ ఎన్నికలలో తమ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే వారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగింది. ఈ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వం తో వప్పించి ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు సాయి శక్తుల పని చేయడం జరిగిందని తెలిపారు. గద్వాల పట్టణ అభివృద్ధి కోసం ప్రతి వార్డ్ సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేయడం జరిగింది. అదే విధంగా పార్కులు, సెంట్రల్ లైటింగ్ , ప్రతి వార్డ్ లైటింగ్ ఏర్పాటు చూసుకోవడం జరిగింది. అదే విధంగా గద్వాల ప్రభుత్వం ఆసుపత్రిలో చాలా అభివృద్ధి చేసుకోవడం జరిగింది. నర్సింగ్ కాలేజ్ మెడికల్ కాలేజీ, తీసుకురావడం జరిగింది అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ, రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది. ?ఇందులో గద్వాల టౌన్ ఇండ్లను 515 పైగా కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇంటి నిర్మాణంలో చేసుకోవాలి, ఎవరికీ మధ్యవర్తి లేకుండా ప్రభుత్వము నుంచి వచ్చే డబ్బులను వారి ఖాతా లోని జమ కావడం జరుగుతుంది. సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గుడిసెలు లేకుండా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు మంజూరైన వారు ఇంటి నిర్మాణాలు పనులను ప్రారంభించాలని కోరారు. భవిష్యత్తులో గద్వాల టౌన్ మరింత అభివృద్ధి చెందాలంటే త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో మేము బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని మరింత అభివృద్ధి చేసుకోవడానికి సాధ్యమవుతుందని తెలిపారు.ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు చెన్నయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్, మున్సిపల్ కమీషనర్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ లావణ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చేయాలి..

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కి వినతి: ఎమ్మార్పీఎస్

గద్వాల జనవరి 19(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన మాదిగ డాక్టర్ లావణ్య గత వారం ప్రేమించిన యువకుడు మోసం చేశాడని ఆత్మహత్య చేసుకొని మరణించిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి డాక్టర్ లావణ్య తల్లిదండ్రులు ఆమె మృతికి కారణమైన సీనియర్ డాక్టర్ ప్రణయ్ తేజను కఠినంగా శిక్షించి ప్రభుత్వం నుండి వచ్చే బాధిత కుటుంబానికి అందించే నష్టపరిహారం తక్షణమే సహాయం అందించాలని జిల్లా



అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతురాలి తండ్రి మనోహర్, తల్లి, కూతురు శిరీష , కొడుకు నవీన్ బాబు ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్ మాదిగ, ప్రజా సంఘ నాయకులు ఆశన్న, లక్ష్మన్న, బీసన్న, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తానూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సీఎం కప్ క్రీడల ప్రారంభం



తానూర్, జనవరి 19: తానూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో సీఎం కప్ క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాధవ్ సుగంధ మాధవరావు పటేల్, ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఉప సర్పంచ్ షేక్ ఫారూక్, పీటీ దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు,తదితరులు, పాల్గొన్నారు.

# భార్యతో గొడవపడి సెల్ టవర్ ఎక్కిన భర్త.. కిందకు దించిన పోలీసులు!



తానూర్, జనవరి 19(విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోల్సా గ్రామంలో సోమవారం ఒక వింత సంఘటన చోటుచేసుకుంది, భార్యతో జరిగిన గొడవలో దీపక్ అనే వ్యక్తి, ఆవేశంలో సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు, టవర్ పై ఉన్న దీపక్?ను గమనించిన గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు, టవర్ పై ఉన్న వ్యక్తితో సుదీర్ఘంగా మాట్లాడి, అతడిని శాంతింపజేసి సురక్షితంగా కిందకు దించారు, అనంతరం దీపక్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి, తగిన కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు, దీంతో గ్రామస్థులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఉరి వేసుకొని ప్రైవేట్ స్కూల్ విద్యార్థి మృతి...



అలంపూర్ జనవరి 19(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ పట్టణ కేంద్రం లో రాఘవేంద్ర స్కూల్ నందు 10వ తరగతి చదువుకొనే విద్యార్థి గిరి తండ్రి రఘు జక్కిరెడ్డిపల్లె గ్రామము, ప్రస్తుతం శాంతినగర్ లో ప్రశాంత్ జ్యువలరీ పక్కన నివాసము వుంటున్నారు. సోమవారం ఉదయం స్కూల్ కు వెళ్తానని చెప్పి ఇంట్లో నే ఉరి వేసుకొని చనిపోవడం జరిగింది.ఇందులో రాఘవేంద్ర స్కూల్ యాజమాన్యం వేధింపులు కారణమా,లేదా స్కూల్ ఫీజులు వేధింపులా,లేదా స్కూల్ యాజమాన్యంపు చదువు వత్తిడుల అనే విషయం తెలియాల్సి ఉంది.

ఏదిఏమైనా విద్యార్థి జీవితాలతో ఆడుకునే ప్రైవేట్ విద్యా సంస్థల పై ఖఢ్ఢ చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, అఖిల పక్ష నాయకులందరూ డిమాండ్ చేస్తున్నారు.

ఇంకా పూర్తి సమాచారం తెలియాల ఉన్నాది..

# సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం

**-లింగంపల్లి శంకర్**



సిరిసిల్ల ఆర్ సి జనవరి 19 (విజన్ ఆంధ్ర): రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్ లింగంపల్లి శంకర్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరవరాజు రామచందర్ రావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు తగిన నిధులు అందలేదని విమర్శించారు. పట్టణాల్లో జరుగుతున్న స్వల్ప అభివృద్ధి కూడా కేవలం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల ద్వారానే సాధ్యమవుతోందని అన్నారు. కాంగ్రెస్?కు ఓటేస్తే అభివృద్ధి ఉండదని, ఆ పార్టీ పాలనలో పట్టణాలు మరింత వెనుకబడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలు ఆదర్శంగా మారాలంటే బీజేపీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టే పార్టీలను నమ్మవద్దని, అభివృద్ధికి కట్టుబడి ఉన్న బీజేపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లింగంపల్లి శంకర్ కోరారు.






ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

మంగళవారం, జనవరి 20 - 2026




# వనదేవతల సన్నిధిలో సీఎం రేవంత్..!



2లో

- గద్దెలు ,ఆలయ ప్రాంగణం పునః ప్రారంభించిన సీఎం- నిలువెత్తు పైలాన్ ఆవిష్కరణ -అభివృద్ధి పనుల పరిశీలన - మనుమడితో కలిసి సీఎం తులాభారం

## గ్రామాభివృద్ధికి పక్కా ప్రణాళిక అవసరం..!

-పారదర్శక పాలనతోనే ఆదర్శ గ్రామాలు

-నూతన సర్పంచులకు శిక్షణలో కలెక్టర్ సత్య శారద

3లో



## నమ్మకం గౌరవం పెరిగేలా.. పని చేయాలి..!




3లో

-పోలీసులు ప్రజా సేవకులే..

వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

# వన దేవతల సన్నిధిలో తెలంగాణ సీఎం ...!

- గద్దెలు, ఆలయ ప్రాంగణం పునఃప్రారంభించిన రేవంత్ రెడ్డి
- నిలువెత్తు పైలాన్ ఆవిష్కరణ
- అభివృద్ధి పనుల పరిశీలన
- మనవడితో కలిసి సీఎం రేవంత్ తులాభారం

**వరంగల్,జనవరి19(విజన్ ఆంధ్ర) :** తెలంగాణ కుంభ మేళా గా అభివర్ణించే మేడారం సమ్మక్క- సారలమ్మ దేవతలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు . మేడారం పర్యటనకు వచ్చిన సీఎం సోమవారం అక్కడ గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని పునఃప్రారంభించారు .ఆలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు అక్కడి ఆదివాసీలు గిరిజన సంప్రదాయ నృత్యాలు, డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు .సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు . సమ్మక్క-సారలమ్మలకు సారె సమర్పించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి తన మనవడు రేయాన్ష్‌తో కలిసి తులాభారం వేసుకుని సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం ( బెల్లం ) సమర్పించారు . సాధారణంగా ఎవరైనా ముఖ్యమంత్రిగానీ, నేతలు, భక్తులు ఎవరైనా మేడారంను దర్శించుకున్న సమయంలో నిలువెత్తు బంగారం సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మనవడు రేయాన్ష్?తో కలిసి తులాభారంలో పాల్గొన్నారు. రేవంత్ ఒక్కరే త్రాసులో కూర్చుని తన బరువు అంత బంగారాన్ని సమర్పించడానికి బదులుగా మనవడితో కలిసి తులాభారం వేయడం ప శ ట్ టాపిక్ అవుతోంది .



ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో నిలువెత్తు పైలాన్ను సీఎం ఆవిష్కరించారు .ఇక గద్దెల ప్రాంగణంలో మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు , రాష్ట్ర మంత్రులకు దేవతల ప్రసాదం, చీరె సారెలను స్వయంగా బహుకరించారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 251 కోట్లతో మేడారంలో అభివృద్ధి పనులను ప్రారంభించగా ఆ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మేడారం పర్యటనకు విచ్చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి బస్సులో జంపన్న వాగు సర్కిల్ వరకు ప్రయాణించి జాతరకు వచ్చే లక్షలాది భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు .జాతరకు సంబంధించి పోలీస్ కమాండ్ కంట్రోల్?లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల వినియోగాన్ని ఆయన పర్యవేక్షించారు. అక్కడే భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో వాటి పనితీరును పోలీసు ఉన్నతాధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు . దాదాపు వెయ్యేళ్ల వీరగాథ, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రాతి ప్రాకారాలు, శిలాతోరణాలతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మేడారం వనదేవతల గద్దెల ప్రాంగణ పునరుద్ధరణ పనులను సీఎం రేవంత్ పరిశీలించారు .మూలవాసులైన కోయ తెగల ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన ప్రాంగణాన్ని కూడా పరిశీలించారు . సుమారు రూ. 101 కోట్లతో అమ్మవార్ల గద్దెల ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. 4 వేల టన్నుల గ్రానైట్ రాతిపై ఆదివాసీ సంస్కృతిని ప్రతిబింబించేలా 7 వేల చిత్రాలను చెక్కించారు. కేవలం 100 రోజుల వ్యవధిలోనే ఈ పునర్నిర్మాణ పనులను పూర్తి చేసి భక్తులకు అంకితం చేయడం ఒక రికార్డుగా నిలిచింది .జంపన్న వాగులో భక్తుల స్నానాలకు వీలుగా పారిశుధ్య పనులు, ఘాట్?ల అభివృద్ధి, రవాణా సౌకర్యాలను సీఎం స్వయంగా పరిశీలించారు. జంపన్న వాగులో శాశ్వతంగా నీరు ఉండేలా రామప్ప, లక్నవరం చెరువుల నుండి నీటిని మళ్లించే ఏర్పాట్లు చేశారు .ఇక అంతకు ముందు ఆదివారం రాత్రి మేడారంలోని హరిత హోటల్?లో సీఎం అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ జరిగింది. రాష్ట్ర చరిత్రలో సచివాలయం వెలుపల ఒక జిల్లాలో క్యాబినెట్ భేటీ నిర్వహించడం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, మేడారం జాతరను కుంభమేళా తరహాలో నిర్వహించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఆ తర్వాత మేడారం నుండి వెళ్ళిపోయిన సీఎం రేవంత్ రెడ్డి శంషాబాద్ విమానాశ్రయం నుంచి దావోస్ పర్యటన కోసం బయలుదేరి వెళ్లారు .











# గ్రామాభివృద్ధికి పక్కా ప్రణాళిక అవసరం

పారదర్శక పాలనతోనే ఆదర్శ గ్రామాలు
నూతన సర్పంచులకు శిక్షణలో కలెక్టర్ సత్య శారద

**వరంగల్ / గీసుగొండ జనవరి19(విజన్ ఆంధ్ర):** నూతనంగా ఎన్నికైనసర్పంచులు గ్రామాభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద సూచించారు. దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగదేవిపల్లిలో జిల్లాలోని 11 మండలాల నూతన సర్పంచుల కోసం నాలుగు విడతలుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గీసుగొండ, సంగెం, చెన్నారావుపేట మండలాలకు చెందిన 84 మంది సర్పంచులు పాల్గొన్న తొలి విడత శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకంగా పాలన సాగించాలని ఆమె హితవు పలికారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ మహానగరం రాష్ట్రంలో రెండో రాష్ట్రంలో రెండో రాజధానిగా అవతరించబోతుందని పలుమార్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, వరంగల్ జిల్లా సర్పంచులు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించి స్మార్ట్ పరిపాలన అమలు చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహనతో సమర్థవంతమైన పరిపాలన ఎలా చేయాలన్నదానిపై దిశానిర్దేశం చేయడమే ఈ శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఎంపీడీవోలు, డిఎల్పీఓలు, స్వచ్ఛభారత్ కన్సల్టెంట్లు, సర్పంచులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నమ్మకం, గౌరవం పెరిగేలా పని చేయాలి

### బాధితులకు న్యాయం చేకూర్చండి
### పోలీసులు ప్రజా సేవకులే
### వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ ప్రతినిధి.జనవరి19(విజన్ ఆంధ్ర):** పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం, విశ్వాసం, గౌరవం పెరిగేలా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులకు తగిన న్యాయం జరుగుతుందని నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలన్నారు. పోలీసులు ప్రజాసేవకులేనని నిరూపించుకొనే రీతిలో పోలీసుల పనితీరు ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు.నర్సంపేట పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ముష్కే శ్రీనివాస్ ఈ రోజు




వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ విధి నిర్వహణను నీతి, నిజాయితీతో పాటు నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బాధితులకు తగిన న్యాయం చేకూర్చి పోలీసుల ప్రతిష్టను పెంచాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.

## ప్రజల వినతులకు వేగంగా పరిష్కారం చూపాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ జిల్లా ప్రతినిధి.జనవరి19(విజన్ ఆంధ్ర) :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్?లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ రామ్?రెడ్డి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డీడబ్ల్యూఓ రాజమణి, డీఎం అండ్ హెచ్?వో డాక్టర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో జిల్లా కలెక్టర్?కు అందజేశారు. ఈరోజు మొత్తం 71 వినతులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 26, జీడబ్ల్యుఎంసీకి సంబంధించినవి 18, ఇతర శాఖలకు సంబంధించినవి 27 వినతులు స్వీకరించినట్లు తెలిపారు.స్వీకరించిన వినతులను సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, ఇప్పటివరకు పరిష్కారం కాని సమస్యలపై




సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తుదారులతో నేరుగా సంప్రదించి, సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, వివిధ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వినతులను పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.
ప్రజావాణి దరఖాస్తులు ప్రజావాణి పోర్టల్?లో అప్లోడ్ అవుతున్నాయని, పరిష్కరించిన దరఖాస్తులను కూడా తప్పనిసరిగా పోర్టల్?లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేనిచో సమస్య పరిష్కారమైనప్పటికీ పోర్టల్?లో పెండింగ్?లో ఉన్నట్లు చూపబడతాయని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీబీసీడీఓ పుష్పలత, డీసీఓ నీరజ, ల్యాండ్ సర్వే ఏడి శ్రీనివాస్, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్, ఇతర సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకోవాలి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా / గీసుకొండ ప్రతినిధి జనవరి19(విజన్ ఆంధ్ర) :**నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలను శ్రీరాముని వలె ఆదర్శంగా పరిపాలిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.
దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం నాలుగు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. సోమవారం నిర్వహించిన మొదటి విడతలో భాగంగా గీసుకొండ, సంగెం, చెన్నారావుపేట మండలాలకు చెందిన 84 మంది సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశం అన్ని ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కల్పించి, గ్రామ పరిపాలనను ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో నేర్పించడమేనని కలెక్టర్ తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన, బాధ్యతాయుత పరిపాలన నిర్వహించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, విపత్తుల సమయంలో సర్పంచుల పాత్ర, డిజిటల్ సైన్ వినియోగం, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సామాజిక అభివృద్ధి సాధించే దిశగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీపీవోటీలు పాక శ్రీనివాస్, కూచన ప్రకాష్, చంద్రకాంత్, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, సర్పంచ్ కూసం స్వరూప రమేష్, మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు పోష్ యాక్ట్-2013ను కచ్చితంగా అమలు చేయాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ ప్రతినిధి జనవరి19(విజన్ ఆంధ్ర):**వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్--2013 (కార్యస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం) పై సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోష్ యాక్ట్--2013కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాల్లో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి శాఖాధిపతి, కార్యాలయ అధికారి పై ఉందని పేర్కొన్నారు.పోష్ యాక్ట్--2013 ప్రకారం 10 మంది కంటే ఎక్కువ మంది సిబ్బంది పనిచేసే ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని, అందులో 50 శాతం మహిళల భాగస్వామ్యం ఉండాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కమిటీలో మహిళా అధ్యక్షురాలు ఉండాలని, బయటి నిపుణుడిని కూడా సభ్యుడిగా నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని గోప్యతతో, నిష్పక్షపాతంగా, వేగంగా విచారణ చేసి పరిష్కరించాలని సూచించారు. పోష్ యాక్ట్?పై ప్రతి ఉద్యోగికి అవగాహన ఉండేలా తరచూ శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని, పోస్టర్లు, కరపత్రాలు కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయగల వాతావరణం కల్పించడమే ఈ చట్టం లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఆర్డీఓ లు సుమారు, ఉమారాణి జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ లక్ష్యం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాల చెక్కుల అందజేత



**వరంగల్/ వర్ధన్నపేట/ 19 జనవరి(విజన్ ఆంధ్ర):** "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు స్పష్టం చేస్తూ వర్ధన్నపేట పట్టణంలోని ఎంఎమచవతీతీచర్ ఫంక్షన్ హాల్ నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ) ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కే.ఆర్. నాగరాజులి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడంతో పాటు మహిళా సంఘాలకు 122 సంఘాలకు 28 లక్షల 84వేల 141 రూపాయల విలువ గల వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళ సంఘాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుధీర్, వీజువీూూ ూణవీజ వహీదా, టౌన్ స్వయం సహాయక సంఘాల అధ్యక్షురాలు అర్రెల్లి లక్ష్మీ, సర్పంచ్లు చిటూరి రాజు, పఠాన్ రజాక్, బ్యాంక్ ప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

# ఇల్లందలో స్వచ్ఛతకు శ్రీకారం

## సర్పంచ్ సాంబయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్



**వర్ధన్నపేట.జనవరి19(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు, అధికార యంత్రాంగం కలిసి ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సర్పంచ్ స్వయంగా పాల్గొని గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నారు.

# జాతీయస్థాయి 'ఇన్స్పైర్' విద్యార్థులకు కలెక్టర్ అభినందన



**వరంగల్ ప్రతినిధిజనవరి19(విజన్ ఆంధ్ర) :**మన వరంగల్ జిల్లా విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, పరిష్కారం నైపుణ్యాలు, ఆవిష్కరణలతో జాతీయస్థాయిలో తమ ప్రతిభ పాటవాలు ప్రదర్శించబోతున్నారు. ఇటీవల కామారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలో మన జిల్లాలో ఉత్తమంగా నిలిచిన 16 ప్రాజెక్టులు పాల్గొన్న సంగతి తెలిసిందే. ఇందులో నాలుగు ప్రాజెక్టులు త్వరలో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి ఇన్స్పైర్ మనాక్ ప్రాజెక్టుల ప్రదర్శన పోటీకి ఎంపికయ్యాయి. ఈ చిన్నారి బాలశాస్త్రవేత్తలు, వారి గైడ్ టీచర్లు, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, క్వాలిటీ కోఆర్డినేటర్ సుజన్ తేజ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడును వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యశారద తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.

పర్వతగిరి మండలం రోల్లకల్లు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ బాబు మార్గనిర్దేశనం లో ఏడవ తరగతి విద్యార్థి సాయిరాం రూపొందించిన ఇంటి సీలింగ్ కు రంగువేయు పరికరం, బుధరావుపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సారంగపాణి మార్గ నిర్దేశనం లో విద్యార్థిని షేక్ రబియా రూపొందించిన ధాన్యపు గింజలను సులభంగా ఆరబెట్టు యంత్రం, ఆరేపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ మార్గ నిర్దేశనం లో నిత్యశ్రీ రూపొందించిన అపార్ట్మెంట్లలో మిగిలిపోయిన ఆహార పదార్థాల నిర్వహణ, ఠాగూర్ విద్యా మందిర్ ఉపాధ్యాయుడు సందీప్ మార్గనిర్దేశం లో విద్యార్థిని అంజలి రూపొందించిన కాళ్లతో నడిపించే వడ్రంగి రంపం, జాతీయ స్థాయికి ఎంపికైన మన వరంగల్ జిల్లా విద్యార్థుల మేధస్సు నుండి జనించిన ఆవిష్కరణలు కలెక్టర్ సత్యశారద జాతీయ స్థాయికి ఎంపికైన విషయము తెలుసుకొని విద్యాశాఖ అధికారులు విద్యార్థులను గైడ్ టీచర్లను తన కార్యాలయానికి పిలిపించుకుని అభినందించారు. విద్యార్థులు కలెక్టర్ కి ఆవిష్కరణలకు సంబంధించినటువంటి పలు అంశాలను తెలియజేశారు.

# కన్నుల పండుగగా చండీహోమం

## లోక కళ్యాణార్థం చండీహోమం నిర్వహించాం.. పూజారులు



**వరంగల్ టౌన్.జనవరి19(విజన్ ఆంధ్ర) :** లోక కళ్యాణార్థం నిర్వహించిన చండీహోమం కన్నుల పండుగగా వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య నిర్వహించారు. ఇవాళ? అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని 34వ? డివిజన్ శివనగర్ శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయంలో వందలాది మంది భక్తుల సమక్షంలో చండీహోమం నిర్వహించారు. ఇవాళ్టి అమావాస్యకు ఒక ప్రత్యేకత ఉందని, అన్ని విధాలా విజయాలు సమకూర్చేందుకు చండీహోమం నిర్వహించడం జరిగిందని, హోమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ పూజారులు ముదిగొండ అభిషేక్ ముక్కు కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ కార్యనిర్వాహకులు వద్నాల మల్లయ్య, మాచర్ల వెంకటేశ్వర్లు, బుదారపు భాస్కర్, పాశికంటి రవికుమార్, పాషికంటి రాజేశ్వరరావు, ఉరుగొండ సారంగపాణి, రాంపల్లి చంద్రమౌళి, దాసి సురేందర్, తపుటం మధు, బైరి శ్యామ్, రాజలింగం, కస్తూరి శ్రీనివాస్, భక్తులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.